

వేదవల్లి

▪ నృత్య సౌరభాలు వెదజల్లి..

నాట్యంలో మయూరం.. పదనర్తనంలో సింగారం.. కలగలసిన నృత్య సామ్రాజ్ఞి.. వేదవల్లి. తన ప్రత్యేకతలే అవార్డులుగా పొందిన ఈ నాట్య మణిహారం.. మరో పురస్కారానికి ఎంపికయ్యారు. 'సూపర్‌స్టార్ కృష్ణ' విశిష్ట వ్యక్తి పురస్కారం తెనాలిలో ఆదివారం అందుకోనున్నారు.

11లో

సాక్షి 24|7

గుంటూరు

ఆదివారం 13-8-2017

▪ నగరంలో నవ్వుల రాశి



రాశీఖన్నా

అందాల రాశి.. రాశీఖన్నా గుంటూరులో తళుక్కున మెరిసింది. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం ఇక్కడికి వచ్చిన ఈ ముద్దుగుమ్మ.. అభిమానులకు కనువిందు చేసింది. తమ అభిమాన తారను చూసేందుకు నగర వాసులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు.

2లో



గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జ్వరబాధితులు

గజగజ

- వణికిస్తున్న విష జ్వరాలు
- రాజధాని ప్రాంతంలో ఉద్ధృతం
- ఆస్పత్రులకు రోగుల తాకిడి
- బెంబేలెత్తిస్తున్న డెంగీ కేసులు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండని వైద్యులు

9లో

▪ మీ త్యాగం.. స్ఫూర్తిమంతం

క్విట్ ఇండియా ఉద్యమంలో అమరవీరులకు నివాళి

19లో



అమరవీరులకు నివాళులర్పిస్తున్న స్వాతంత్ర్య సమరయోధులు

మాజీ సైనికుల రక్తదానం

గుంటూరు మెడికల్: అఖిల భారత మాజీ సైనిక బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక కొత్తపేటలోని ఎన్‌టీఆర్ బ్లడ్ బ్యాంక్‌లో మాజీ సైనికులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ తూర్పు ఇన్‌చార్జి మద్దాళి గిరి మాట్లాడుతూ సమాజసేవలో సైనికులు ముందుండటం ఆనందంగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సైనిక బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి జి. రవికుమార్, ఆంధ్రా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ పెద్ది రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా ప్రైవేటు సంస్థకు అప్పగింత

- పదేళ్లపాటు సోర్స్ నుంచి ట్యాప్ వరకు నిర్వహణ బాధ్యత
- పైలెట్ ప్రాజెక్టుగా అమలు

నగరంపాలెం (గుంటూరు): నగరపాలక సంస్థలో మంచినీటి సరఫరా వ్యవస్థ నిర్వహణ బాధ్యతను పూర్తిగా ప్రైవేటు సంస్థకు అప్పగించనున్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ విభాగం అధికారులు పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో మంచినీటి సరఫరా వ్యవస్థను నడిపిస్తున్నారు. సమగ్ర మంచినీటి పథకం పూర్తి అయితే 24 గంటలు మంచినీరు సరఫరా చేయనున్నారు. దీని కోసం మంచినీటి వ్యవస్థను మొత్తం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంతో రియల్ టైం మానటరింగ్, ఆపరేటింగ్ చేసేలా రూపొందించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతలో గుంటూరు, కాకినాడలో మంచినీటి సరఫరాను ప్రైవేటు సంస్థకు పది సంవత్సరాలు అప్పగించనున్నారు. ఈ సంస్థ నగరంలో ప్రస్తుతం అమలులో ఉన్న సరఫరా, మ్యాన్‌పవర్, మరమ్మతులకు సంవత్సరానికిగాను ఖర్చును తెలుసుకుంటుంది. వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం అమలు చేయటంతో ఆదా అయ్యే ప్రణాళికలు లెక్కిస్తుంది. కృష్ణానది నుంచి రా వాటర్ తీసుకునే పంప్ హౌస్ నుంచి, తక్కెళ్లపాడులో ఫిల్టరేషన్ ప్లాంట్, రిజర్వాయర్లు, వాల్ ఆపరేటింగ్ మొత్తం సంస్థకు చెందిన వ్యక్తులే విధులు నిర్వహిస్తారు. మంచినీటి ట్యాప్‌లకు మీటర్ల ఏర్పాటు, నూతన పంపులు, పైపులైన్ల మరమ్మతులు సంస్థే నిర్వహిస్తుంది. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షకులుగా ఉంటారు. దీనిపై అగస్టు పదిన ఎస్‌జీఐ సంస్థ ప్రతినిధులతో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనూరాధ, సూపరింటెండెంట్ ఇంజినీరు డి. మరియన్న ఇతర అధికారులు సమావేశమయ్యారు. నగరంలో ప్రస్తుత మంచినీటి సరఫరా, నిర్వహణ ఖర్చులపై ఎస్‌జీఐ ప్రతినిధులకు నివేదిక అందించారు. దీని ప్రకారం మంచినీటి సరఫరాలో చేయాల్సిన మార్పులు, నిర్వహణ వ్యయానికి సంబంధించి ప్రతిపాదనలను ఎస్‌జీఐ సంస్థ తయారు చేసి నెల రోజుల్లో రాష్ట్ర పురపాలక శాఖ అధికారులకు అందించనుంది.

గుంటూరులో బిగ్‌సీ ఐదో షోరూమ్ ప్రారంభం

పాత గుంటూరు: మొబైల్ రిటైల్ విక్రయ రంగ సంస్థ బిగ్‌సీ 155వ నూతన షోరూమ్ శనివారం గుంటూరులో వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీ తార రాశి ఖన్నా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుంటూరులో ఐదో షోరూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు వై.స్వప్నకుమార్, బాలాజీ రెడ్డి మాట్లాడుతూ గుంటూరులో షోరూమ్‌ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దామన్నారు. షోరూమ్‌లో మొబైల్ కొనుగోలుపై డబల్ ధమాకా ఆఫర్లు ప్రకటించినట్లు తెలిపారు. ప్రతివారం లక్కీ డ్రా (ఒక హోండా యాక్టీవా బైక్), ఐదు ఎల్‌ఈడీ టీవీలు, పది ఎయిర్ కూలర్లు, 15 హోమ్ థియేటర్లు, 20 మిక్సర్స్‌తోపాటు కచ్చితమైన బహుమతి (రూ.4999) విలువ గల ట్రాలీ సూట్‌కేస్, రూ. 3,590 విలువ గల సింగర్ మిక్సర్, రూ. 2,999 విలువ గల లొట్టొ షూ, రూ. 1999 విలువ గల హెడ్‌సెట్, రూ. 1499 విలువ గల ఎల్‌ఈడీ రీచార్జిబుల్ ఫ్యాన్, రూ. 999 విలువగల రెయిన్ జాకెట్, కాలేజ్ బ్యాగ్, మరెన్నో ఆఫర్లు ప్రకటించినట్లు వివరించారు. లక్కీ డ్రాలో మొత్తం 158 మందికి బహుమతులు అందిస్తున్నట్లు ప్రకటించారు. రూ. 1299 విలువగల లావా, కార్బన్ మొబైల్ కొనుగోలుపై రూ. 1499 విలువ గల ఎల్‌ఈడీ రీచార్జి ఫ్యాను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సినీ తార రాశి ఖన్నా మాట్లాడుతూ షోరూమ్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.


బిగ్‌సీ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి రాశి ఖన్నా, పక్కన సంస్థ డైరెక్టర్‌లు ప్రసన్నకుమార్, బాలాజీ రెడ్డి

రోడ్డు ప్రమాదాలపై షార్ట్‌ఫిల్మ్స్‌కు ఆహ్వానం

రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు

గుంటూరు ఈస్ట్: రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేలా షార్ట్ ఫిల్మ్ పోటీ నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు చెప్పారు. ఉమేష్‌చంద్ర హాలులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఐదు నిమిషాల నిడివి ఉన్న వీడియోలను రూపొందించాలన్నారు. ఈ వీడియో రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో ఆలోచన రేకెత్తించేదిగా ఉండాలన్నారు. వీడియో రూపొందించిన డీవీడీ, సీడీలను రూరల్ ఎస్పీ కార్యాలయానికి కొరియర్ ద్వారా పంపాలని సూచించారు. ట ఇజ ౖ ఋట ఋ్చ ఃజర్ఝ్బజీ .ఛౌర్ఝ రీజ్బిట ఞ మెయిల్ అడ్రస్‌కు కూడా పంపొచ్చని తెలిపారు. సెప్టెంబర్ పదో తేదీలోగా ఎస్పీ కార్యాలయానికి అందాలన్నారు. వివరాలకు 9848270789, 9490619392 నంబర్లను సంప్రదించాలని చెప్పారు. జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ, షార్ట్ ఫిల్మ్ నిపుణులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేస్తారని వెల్లడించారు. బహుమతులు పొందిన వీడియోలను రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగించేందుకు ఉపయోగిస్తామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తున్న సామాజిక సంస్థలకు రూరల్ పోలీస్ తరపున సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

అంతా అడ్డదారి

- అంజుమన్ కమిటీపై ఆరోపణల వెల్లువ
- అనర్హులకూ దుల్హన్ పథకంలో చోటు
- శ్రీరాపురం స్థలంపై ప్రైవేటు వ్యాపారుల కన్ను
- చక్రం తిప్పుతున్న అంజుమన్ కమిటీలో కీలక వ్యక్తి

నరసరావుపేట ఈస్ట్: ముస్లింల సంక్షేమ కోసం ఏర్పాటు చేసిన అంజుమన్ కమిటీ తన లక్ష్యాన్ని వీడి అవినీతి మార్గం పడుతున్నదనే విమర్శలు వినవస్తున్నాయి. నరసరావుపేటలో అంజుమన్ కమిటీ ఏర్పాటై దశాబ్దాల కాలం గడుస్తోంది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటైన అంజుమన్ కమిటీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలు పేదలకు దరిచేరనీయడం లేదనే విమర్శలు వస్తున్నారు.

దుల్హన్ పథకంలో అక్రమాలు..

వార్షిక ఆదాయం లక్ష రూపాయలలోపు ఉన్న పేద ముస్లిం బాలికల వివాహానికి ప్రభుత్వం రూ. 50 వేల నగదు ఇస్తోంది. దుల్హన్ పేరుతో ప్రవేశపెట్టిన ఈ పథకం అవినీతిమయంగా మారింది. కేవలం తెల్ల రేషన్‌కార్డును ప్రాతిపదికగా తీసుకుని పథకం లబ్ధిదారులను ఎంపిక చేస్తుండటంతో ధనవంతులు సైతం ఇందులో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. అంజుమన్ కమిటీలోని పెద్ద సైతం దుల్హన్ పథకాన్ని వినియోగించుకున్నట్టు సమాచారం. ఈ పథకానికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలంటే తన సంతకం కావాలంటూ వారి వద్ద నుంచి నగదును దండుకుంటున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అద్దె వసూళ్లూ అతనే..

అంజుమన్ కమిటీ పెద్దగా ఉన్న ఇతని దందా ఇటీవల కాలం హెచ్చుమీరింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అంజుమన్ కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి కోశాధికారి పదవిలో ఉన్న వ్యక్తి కమిటీకి సంబంధించిన దుకాణాల నుంచి అద్దె వసూళ్లు చేసి బ్యాంక్‌లో జమ చేయడం, మసీద్‌ల నిర్వాహకులకు జీతాలు చెల్లింపులు చూస్తున్నాడు. ఇటీవల సాంకేతిక అడ్డంకులు చూపి తానే అద్దె వసూళ్లు చేపడుతున్నట్టు తెలిసింది. అంజుమన్ కమిటీకి అధికారికంగా కార్యనిర్వాహక వర్గం ఉండగా సొంతంగా అద్దె వసూలు చేయడం విమర్శలకు తావిస్తోంది.



ప్రకాష్‌నగర్‌లోని అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్

జామియా మసీద్ స్థలం ప్రైవేటు వ్యక్తులకా..?

శ్రీరాంపురంలోని జామియా మసీద్ వద్ద ఉన్న దాదాపు 60 సెంట్ల అంజుమన్ భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతికి అప్పగించేందుకు పావులు కదుపుతున్నారు. ఇటీవలే అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని లాడ్జిని అనధికారికంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు యత్నిస్తుండడంతో ఈ పెద్ద మనిషి వ్యవహారాన్ని సాక్షి వెలుగులోకి తీసుకురావడంతో మిన్నకుండిపోయారు. ఏళ్ల తరబడి ఈ స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకుంటూ 72 షాపుల నిర్వాహకులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇప్పుడు ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్టు తెలిసింది. అంజుమన్ కమిటీకి తన ఆస్తుల ద్వారా నెలకు దాదాపు రూ.1.44 లక్షల ఆదాయం వస్తుండగా, సుమారు రూ.80 వేలను జీతాలు, ఇతర ఖర్చుల రూపంలో చెల్లిస్తున్నారు.

మసీదులకు మరమ్మతులు ఎప్పుడు ?

ఇటీవల మరమ్మతులకు గురైన జామియా మసీద్‌ను పట్టణంలోని వ్యాపారి తన సొంత నిధులతో బాగు చేయించడం అంజుమన్ కమిటీ పనితీరుకు అద్దం పడుతుంది. ఎప్పటి నుంచో ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరుతున్నప్పటికీ ప్రైవేటు వ్యాపారానికి లీజుకు ఇచ్చేందుకే సన్నాహాలు చేయడమేమిటని ముస్లిం వర్గాలు ప్రశిస్తున్నాయి.


ముస్లింలపై దాడులకు నిరసనగా ర్యాలీ నేడు

నరసరావుపేట టౌన్: దేశ వ్యాప్తంగా ముస్లింలపై దాడులకు నిరసనగా ఆదివారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ముస్లిం జేఏసీ నాయకులు మౌలాలి, మస్తాన్‌వలి తెలిపారు. శనివారం ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ర్యాలీలో పాల్గొనాలన్నారు. ఉదయం 10 గంటలకు ఈద్గా మైదానం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

బాపట్ల టౌన్: అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం కనీస కర్తవ్యమని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పి.సి.సాయి బాబు అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద అమరవీరులను నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు వి.ఎల్. సుందరరావు, మాచిరాజు బాలగంగాధర శర్మ అప్పట్లో బాపట్ల తాలుకా అంతా పర్యటించి క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపించారన్నారు. వీరితోపాటు నాళం రామ చంద్రరావు, వేదాంతం వాసుదేవరావు, లక్కరాజు భార్గవి మనోహరరావు, ఆచంట రంగనాయకులను తెల్లదొరలు నిర్బంధంలోకి తీసుకున్నారన్నారు. లక్కరాజు నివసించిన వీధికి లక్కరాజు వీధిగా నామకరణం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు పి. భావన్నారాయణ, కందుల హరికృష్ణ, ఉపాధ్యాయులు షేక్. మస్తాన్‌వలి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు రైతు బలి



ముత్యాలరెడ్డి

బాపట్ల టౌన్: పొలానికి నీళ్లు పెడుతుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని గంపాల వెంకటేశ్వరరెడ్డిపాలెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కుక్కలవారిపాలెం పంచాయతీ పరిధిలోని గంపాల వెంకటేశ్వరరెడ్డిపాలెంకు చెందిన మున్నం ముత్యాలరెడ్డి రోజుమాదిరిగానే కూరగాయల తోటకు నీళ్లు పెడుతున్నాడు. ఈ సమయంలో తీగ తెగి విద్యుత్ షాక్ కొట్టింది. బంధువులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో ప్రభుత్వ వైద్యశాల వద్దకు తరలివచ్చారు. బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. మృతునికి భార్య సుబ్బరావమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు తాలుకా ఎస్ఐ సి.హెచ్. సురేష్ కేసు నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 10 వేల నగదు అందించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో మూడు పూరిళ్లు దగ్ధం



బాపట్ల టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మూడు గృహాలు అగ్నికి ఆహుతైన సంఘటన శనివారం పట్టణంలోని 22వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన చల్లాపల్లి బుజ్జి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాప్తించారు. అదే సమయంలో గాలి ఎక్కువగా ఉండడంతో పక్కనే ఉన్న తలతోటి దివ్య, గుంజి అంజమ్మ గృహాలకు వ్యాపించాయి. దీంతో మూడు గృహాలు రెప్పపాటులోనే అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ టి. వల్లయ్య ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేలు నగదు, 20 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ వచ్చి ఒక్కో కుటుంబానికి 20 కేజీల బియ్యం, వంటపాత్రలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. వారంలో నివేశన స్థలాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. హౌసింగ్ పథకం కిందద గృహాలు మంజూరు చేయిస్తానన్నారు.

ఐదు ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని ఐదు ప్రైవేటు పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈవో జి.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రెండో శనివారం పాఠశాలలు తెరిచిన వివేక పబ్లిక్ స్కూల్, ఫాతిమా విద్యా నికేతన్, రామకృష్ణా గురుకుల పాఠశాల, వివేకా టెక్నో స్కూల్, లిటిల్ ఏంజిల్ స్కూల్‌లకు నోటీసులు జారీ చేశారు.

ఎదురెదురుగా బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

నరసరావుపేట టౌన్: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది వివరాల ప్రకారం.. మండలంలోని విసప్పాలెం అమ్మవారి ఆలయ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెరురుగా ఢీకొన్నాయి. నకరికల్లు మండలం చాగల్లుకు చెందిన షేక్.సుభానికి కాలు, చేయి విరగ్గా, మరో వాహనంపై ఉన్న శివనాగేశ్వరరావు తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రులను ఏరియా వైద్యశాలకు తరలించారు.

మట్కాపై పోలీసు వేట

- సాక్షి కథనంతో స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు
- స్థావరాలపై దాడులు
- అజ్ఞాతంలోకి జారుకున్న అక్రమార్కులు

సాక్షి ఎఫెక్ట్..

నరసరావుపేటటౌన్: మట్కా నిర్వాహకుల కోసం పోలీసులు వేట ప్రారంభించారు. మట్కా ఆటకు బానిసై అనేక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ వ్యవహారంపై సాక్షిలో శనివారం ప్రచురితమైన 'మట్కా మహమ్మారి' అనే కథనానికి పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు మట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. అయితే ముందస్తు సమాచారం అందుకున్న అక్రమార్కులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అధికార పార్టీ నేతలతో పోలీసులకు సిఫార్సు చేయించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. కాగా పత్రికల్లో మట్కాపై కథనాలు వచ్చిన సమయంలో రెండు మూడురోజులు అక్రమార్కులు అజ్ఞాతంలోకి వెళ్లటం, తిరిగి వచ్చి తమ కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగించటం పరిపాటిగా మారింది. ఈసారైనా మట్కా నిర్వహించకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

వివాహిత అదృశ్యం



మౌనిక (ఫైల్)

నరసరావుపేట రూరల్: వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై ఎ.వి. బ్రహ్మం శనివారం తెలిపారు. మండలంలోని యల్లమందకు చెందిన గుదె శ్రీనివాసరావు కుమార్తె మౌనిక గురువారం నుంచి కనిపించడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు. మౌనికకు నాదెండ్ల మండలం కనపర్తికి చెందిన అనీల్‌కుమార్‌తో వివాహమైంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో మౌనిక ఏడు నెలలుగా పుట్టింట్లోనే ఉంటుంది. గురువారం బంధువుల ఇంటికని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. సెల్ పని చేయడం లేదు. దీంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు సేఫ్టీ వాహనాలతో ప్రయోజనం

రెండు వాహనాలను ప్రారంభించిన డీఎస్పీ నాగేశ్వరరావు




నరసరావుపేట టౌన్: ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ వాహనాలు ఎంతగానో దోహదపడతాయని డీఎస్పీ కె.నాగేశ్వరరావు అన్నారు. డివిజన్‌కు నూతనంగా వచ్చిన రెండు రోడ్డు సేఫ్టీ వాహనాలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కర్నూలు–గుంటూరు, అద్దంకి–నార్కెట్‌పల్లి హైవే మార్గాల్లో ఈ వాహనాలను వినియోగిస్తామన్నారు. అధిక వేగం నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు ఈ వాహనాల సాయంతో అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ప్రమాద బాధితులనూ ఆదుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సీఐలు ప్రభాకర్, సి.హెచ్.సాంబశివరావు, ఎస్ఐలు బ్రహ్మం, లోకనాథ్, నారాయణ, హసన్, అనీల్ పాల్గొన్నారు.

సాక్షి

మన బాపట్ల

4 గుంటూరు | ఆదివారం | ఆగస్టు | 13 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



మీ కోసం

కరెంటు బిల్లులు

● **పిట్టలవానిపాలెం :** మండలంలోని అల కాపురం గ్రామంలో ఆదివారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

● **కర్లపాలెం:** నల్లమోతువారిపాలెం రామాలయం వద్ద ఆదివారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్‌శాఖ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రస్తుత బిల్లులతో పాటు పాత బకాయిలు ఉన్న వారు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆధ్యాత్మికం

పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలులో ఉన్న శ్రీబగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయం, ఖాజీపాలెంలోని కాశీవిశ్వనాథ స్వామి దేవాలయం, చందోలు శ్రీలింగోద్భవ క్షేత్రాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయి.

కర్లపాలెం: కర్లపాలెంలోని పెద్దింటమ్మ ఆలయం, వీరభద్రస్వామి సమేత కాళికాంబ ఆలయంలో ఆదివారం విశేష పూజలు జరుగుతాయని ఆయా ఆలయాల నిర్వాహకులు, పూజారులు తెలిపారు. లంక కాలువకట్టపై ఉన్న నాగేంద్రస్వామి ఆలయంలో, ఇందిరానగర్ గ్రామంలోని ఆదిశేషుడి ఆలయంలో కొత్త నందాయపాలెం గ్రామంలో పోలేరమ్మతల్లి ఆలయం, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
లయ	అన్నపూర్ణ
నక్షత్రం	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస
ఖాజీపాలెంలో..	
జయజానకీ నాయక	విజయలక్ష్మి
కర్లపాలెంలో..	
నేనే రాజు నేనే మంత్రి	తిరుమల వెంకటేశ్వర
పిట్టవానిపాలెంలో...	
జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

మృత్యుతీగలు



పేయింటర్స్ కాలనీలో కిందకు వేలాడుతున్న కరెంటు తీగలు



రైలుపేటలో రోడ్డుపక్కన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పెరిగిన మొక్కలు



ముత్తాయపాలెంలో పాఠశాల పక్కనే ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముత్తాయిపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ మొక్కలు పెరగడంతో గాలి వచ్చినప్పుడు వైర్లు తాకిడికి గుర్రై నిప్పురవ్వలు వస్తున్నట్లు విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని రైలుపేటలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిత్యం నిప్పులు ఎగిసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. పట్టణంలోని పేయింటర్స్ కాలనీలో విద్యుత్‌తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– బాపట్లటౌన్

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం



బాధితులకు ఆర్థికసాయం, వంటపాత్రలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరరావు

బాపట్ల: అగ్నిప్రమాద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు కోరారు. పట్టణంలోని సంజేయ్‌గాంధీలో విద్యుత్‌షార్టు సర్క్యూట్‌తో కాలిపోయిన చల్లపల్లి బుజ్జి, తలతోటి దివ్య, గుంజి అంజమ్మలకు శనివారం ఆర్థికసాయం, వంటపాత్రలు అందించారు. నరాలశెట్టి మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో ఉండటంతో వెంటనే సాయం అందించాలని సూచించారని తెలిపారు. ప్రభుత్వపరమైన సాయం అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వాలని సూచించినట్లు బాధితులకు తెలిపారు. విద్యుత్‌వైర్లు నివాసప్రాంతంలో ఎత్తుగా ఉండేవిధంగా ఆ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసాయం అందించిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్.సయ్యద్ పీర్, కౌన్సిలర్ గవిని ఇందిరా, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు పిల్లిశేఖర్, నాయకులు పిండిమర కృష్ణ, ఆర్.వెంకటప్పయ్య, నాగవరపు కృష్ణగుప్తా, గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఘనంగా మన గుడి కార్యక్రమం

పూడివాడ (నగరం) : స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో టీటీడీ, దేవదాయశాఖ ఆధ్వర్యంలో శనివారం మన గుడి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. టీటీడీ ధార్మిక మండలి జిల్లా కార్యదర్శి సీహెచ్‌వీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శనివారం నుంచి సోమవారం వరకు మనగుడి కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం కృష్ణాష్టమిని పురస్కరించుకుని నగరంలోని శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలతో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

వైభవంగా బురకాయల అంకమ్మ కొలుపులు



కర్లపాలెం: ఎంవీరాజుపాలెం గ్రామంలోని ఆట్ల వారి కులదేవత బురకాయల అంకమ్మ తల్లి కొలుపులు నాలుగు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఆలయ ప్రతిష్ట జరిగిన అనంతరం మొదటి సారిగా ఆట్ల వారి వంశస్తులు అమ్మవారి కొలుపులను ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో గ్రామంలోని పురవీధులలో ఊరేగించారు. మహిళలు అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పసుపు కుంకుమలు సమర్పించారు. కార్యక్రమంలో కులపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

19న రుణ లబ్ధిదారులకు శిక్షణ తరగతులు

నిజాంపట్నం : ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందిన లబ్ధిదారులకు ఈ నెల 19వ తేదీన శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.పృథ్వీరాజ్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2016 – 17 సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందిన లబ్ధిదారులకు పొన్నూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులకు లబ్ధిదారులు హాజరుకావాలని ఎంపీడీవో చెప్పారు.

కానరాని పారిశుద్ధ్య కార్యక్రమాలు

- మండల కేంద్రానికే పరిమితం
- అధికమవుతున్న దోమల బెడద
- భయాందోళనలో ప్రజలు





చందోలు శివారు జుల్ఫాలంప వీధిలో నిల్వ ఉన్న చెత్త (ఇన్‌సెట్)లో నీటిలో పెరుగుతున్న దోమలు



భవనంవారిపాలెం శివారు ఎస్సీ కాలనీలో మంచినీటి కుళాయి చుట్టూ ఉన్న మురుగు నీరు



భవనంవారిపాలెంలో మురుగు కాలువ లేకపోవడంతో నిలిచిన నీరు

పిట్టలవానిపాలెం: దోమలపై దండయాత్ర, స్వచ్ఛ భారత్, పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ అంటూ ప్రభుత్వం ఆర్భాటంగా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగానే ఉంటోంది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని అధికారులు, పంచాయతీ పాలకవర్గం గొప్పలు చెప్పుకోవడం తప్ప గ్రామీణ ప్రాంతాల్లో కానరావడం లేదు. నెలల తరబడి పారిశుద్ధ్య కార్యక్రమాలకు నోచుకోక గ్రామాలు దుర్భరంగా తయారయ్యాయి.

అన్ని గ్రామాల్లో ఇదే దుస్థితి..

సురక్షితం మంచినీటి పథకాలు, చేతిపంపుల వద్ద మురుగు నీరు పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునేవారు లేరని ప్రజలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రచారాలకే పరిమితం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కేవలం పిట్టలవానిపాలెం మండల కేంద్రానికే పరిమితమయ్యాయి. మిగిలిన గ్రామాల్లో అధికారులు ఏం చేస్తున్నారో ప్రజలకు తెలియడం లేదు. గ్రామాల్లో మురుగునీరు పారేందుకు కాలువలు లేకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలో పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ మొక్కుబడి తంతుగా మారింది. ప్రధానంగా మండలంలోని భవనంవారిపాలెం శివారు ఎస్సీ కాలనీలో మురుగు నిలిచి అధ్వానంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై అధికారులకు తెలిసినా కనీసం కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం అవి చేస్తాం,ఇవి చేస్తామంటూ హామీలు గుప్పిస్తారని తీరా తమ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి లేదు



గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఎవరూ దృష్టి సారించడం లేదు.దీంతో దోమలు బెడద అధికమై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. జుల్ఫాలంప వీధిలోకి వెళ్ళేందుకు రహదారి పక్కనే చెత్త తీయకపోవడంతో ఇబ్బందిగా ఉంది.

– అహ్మద్ హుస్సేన్, చందోలు

దోమలు పెరిగిపోతున్నాయి



సైడు కాలువలు లేకపోవడంతో మురుగనీరు రోడ్లపై నిలిచిపోతుంది.దీంతో దోమలు పెరిగి రోగాలు వస్తున్నాయి.రాత్రీ, పగలు తేడా లేకుండా కుడుతున్నాయి. అధికారులు స్పందించి దోమల మందు పిచికారీ చేయించాలి.

– వెంకాయమ్మ, భవనంవారిపాలెం

కార్యదర్శులను ఆదేశించాం



పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్ని గ్రామపంచాయతీల్లో కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

– వి. సుజాత,ఈవోపీఆర్డీ

ఘనంగా ఎన్నాడమ్మ జన్మదినం



ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం) : మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో ఉన్న ఎన్నాడమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి జన్మదినాన్ని శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, గ్రామపెద్దలు, పరిసర గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

16 నుంచి రెవెన్యూ గ్రామసభలు

తహసీల్దార్ ఎ.శేషకుమార్

చెరుకుపల్లి : రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతు సేవల్లో రెవెన్యూ శాఖ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తహసీల్దార్ ఎ.శేషకుమార్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో వీఆర్వోలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ సభల్లో రైతులకు సంబంధించిన అడంగల్, పట్టాదారు పాస్‌పుస్తకాల అవకతవకలు, సాగు ధ్రువీకరణ పత్రాలు తదితర సమస్యలపై గ్రామ సభల్లో అర్జీలు అందించాలన్నారు. అడంగల్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు తప్పని సరిగా ఆధార్, మొబైల్ నంబర్లను జత చేయాలని సూచించారు. 16వ తేదీన నడింపల్లి, 17న పొన్నపల్లి, 18న ఆరుంబాక, 19 కావూరు, 22న రాంభొట్లపాలెం, 23న బలుసులపాలెం, 24న ఆరేపల్లి, 26న రాజవోలు, 29 గూడవల్లి, 30వ తేదీన కనగాల గ్రామాల్లో నిర్వహిస్తామని చెప్పారు. గ్రామసభల్లో తహసీల్దార్‌తో పాటు సర్వేయర్, వీఆర్వో, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొంటారన్నారు. రైతులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామసభల్లో అర్జీలను అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీటీ సుందరమ్మ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

మండలవ్యవసాయశాఖ అధికారి అంజిరెడ్డి

రేపల్లె రూరల్ : సుస్థిర నీటి యాజమాన్య పద్ధతులు అవలంభించడంతో అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి బి.అంజిరెడ్డి చెప్పారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ నీటి వృథాని అరికట్టి నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం, నీటి వినియోగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



పిట్టలవానిపాలెం : మండలంలోని కోమలి గ్రామంలో శనివారం సంఘం డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. మేనేజర్ వి. వెంకటరమణనాయుడు చేతుల మీదుగా మొత్తం 55 మందికి బోనస్ అందించారు. ఈసందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు శ్యామల బసవపున్నారెడ్డి మాట్లాడుతూ లీటరు పాలకు రూ.3.50 పైసలు బోనస్‌గా అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రూ.1,83,698లు అందజేసినట్లు తెలిపారు. గతేడాది లీటరుకు రూ.2.50 పైసలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం. సుధీర్, పీఎస్ బసవరెడ్డి పాల ఉత్పత్తిదారులు ఉన్నారు.

నేటి యువతరానికి స్వాతంత్ర్యయోధులు ఆదర్శం



పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

బాపట్లటౌన్: స్వాతంత్ర్య సమరయోధులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని 200 ఏళ్లు పాలించిన బ్రిటిష్‌వాళ్లను తరిమికొట్టేందుకు స్వాతంత్ర్య సమరయోధులు ఎంతగానో కృషిచేశారన్నారు. యువత చైతన్యం పెంపొందించుకొని నవసమాజ స్థాపనకు నడుం బిగించాలన్నారు. పులివర్తి నాంచారయ్య, బడుగు నాగేశ్వరరావు, తోటకూర వీరాంజనేయులు, కె. దిలిప్‌కుమార్, నాయుడు వెంకటేశ్వరరెడ్డి, ఇస్సాకు, భాగ్యరాజు పాల్గొన్నారు.

పూడిక తీత పనులు ప్రారంభం

గుళ్ళపల్లి (చెరుకుపల్లి) : ఖరీఫ్ సీజన్‌లో దిగువ ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు కృషిచేస్తామని ఆరుంబాక నీటి సంఘ అధ్యక్షుడు బొలగాని సుబ్బారావు అన్నారు. గుళ్ళపల్లి చానల్ పంట కాల్వలో ఉన్న వ్యర్థపదార్థాలను ప్రొక్లెయిన్‌తో శనివారం తొలగించారు.

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

దుర్గగుడి సమాచారం



- తెల్లవారు జామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజచేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 7 ఖాళీ. గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 7 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 3 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 7 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 5 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)రాత్రి 11.15 గంటలు. సీట్లు 5 ఖాళీ, గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ)రాత్రి 8.30 గంటలు.సీట్లు 2 ఖాళీ, గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)రాత్రి 10.30 గంటలు.సీట్లు 27 ఖాళీ, గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 23 ఖాళీ, గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)రాత్రి 9.45 గంటలు.సీట్లు 27 ఖాళీ, గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)రాత్రి 9.45 గంటలు.సీట్లు 21 ఖాళీ, గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)రాత్రి 10.15 గంటలు. సీట్లు 31 ఖాళీ.

– పాత గుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 500.40 అడుగుల వద్ద ఉంది. ఇది 115.9428 టీఎంసీలకు సమానం. సాగర్ నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 583, లాసెస్ 221 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. సాగర్ నుంచి మొత్తం 804 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 804 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 778.20 అడుగుల వద్ద ఉంది. ఇది 19.7134 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల :కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3,622 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 760 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1021, తూర్పు కాల్వకు 617, పశ్చిమ కాల్వకు 258, నిజాంపట్నం కాలువకు 417, హై లెవల్ చానల్‌కు 140 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖాధికారులు తెలిపారు.

నిమ్మ ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో శనివారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1000, గరిష్ట ధర రూ.1800, మోడల్‌ధర రూ.1350 పలికిందని వ్యాపారులు తెలిపారు.

రాయపూడి మార్కెట్లో ..

తుళ్ళూరు : మండలంలోని రాయపూడి నిమ్మ మార్కెట్ లో శనివారం రైతులు విక్రయించిన నిమ్మకాయల ధరల వివరాలు ఇలా వున్నాయి. 50 కేజీల టిక్కీ పచ్చి నిమ్మకాయల ధర రూ.850 నుంచి రూ.1050 వరకు పలికింది. పండు నిమ్మకాయల ధర రూ.550 నుంచి రూ. 750 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	36	దోస	18
వంకాయ	24	సొర	10
బెండ	15	పొట్ల	14
మిర్చి	32	చామ	30
కాకర	18,29	బీట్‌రూట్	28
బీర	13,18	కీర	24
క్యాబేజి	18	ఫ్రెంచిబీన్స్	66
క్యారెట్	53	క్యాప్సికం	50
దొండ	16,20	ములక్కాయ ఒకటి	5
బంగాళదుంప	15	అల్లం	70
ఉల్లిపాయలు	27		
గోరుచిక్కుళ్లు	24		

– కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	81, 88, 98
చికెన్ విత్ స్కిన్ :	156
చికెన్ స్కిన్‌లెస్ :	166

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.48

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

34.4°/26.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 'వెబ్ లాండ్' అక్రమాలకు నిలయంగా మారింది. భూముల నమోదులో చిత్రవిచిత్రాలు చోటు చేసుకోవడంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతుల్ని నుంచి పెద్దఎత్తున ఆందోళనలు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు కార్యక్రమానికి దిగింది. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16నుంచి 31వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తోంది. వీటి ద్వారానైనా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందేమో వేచి చూడాల్సిందే !



'వెబ్ డబ్'లకు మోక్షం లభించేనా..?

- జిల్లాలో 39 మండలాల్లో 70,000 ఎకరాల చుక్కల భూములు
- పలుచోట్ల భూముల్ని 22-ఏ జాబితాలో చేర్చడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- మీ కోసం, ప్రజావాణిలో సరాసరిన భూ సమస్యలపై 1000కి పైగా ఫిర్యాదులు
- భూ రికార్డులో తప్పులు, సవరణ కోసం తిప్పలు

సాక్షి, అమరావతి బ్యూరో : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలు తిష్ట వేశాయి. సమస్యలు పరిష్కారం కాక మండల, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూనే ఉన్నారు. సోమవారం జరిగే మీ కోసంలో వచ్చే ఫిర్యాదులు సగం పైగా భూ సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం. గ్రీవెన్స్ డేకు 3000లకు పైగా ఫిర్యాదులు వస్తే, అందులో 1000కి పైగా రెవెన్యూ సమస్యలే కావడం విశేషం. ఆన్‌లైన్‌లోని ఆర్‌వోఆర్, 1బీలో పేర్లు లేకపోవడం, ఒకరి పేరుతో ఉన్న పట్టా భూమి ఇంకొకరి పేరుతో అన్‌లైన్‌లో ఎక్కించడం, సర్వే సమస్యలు, అధికారుల తప్పిదంతో పట్టా భూములు కాస్తా ప్రభుత్వ భూముల జాబితా 22–ఏ జాబితాలో చేర్చడం , భూ కబ్జాలు వంటి సమస్యలు జిల్లా ప్రజల్ని పట్టి పీడిస్తూనే ఉన్నాయి. ప్రధానంగా జిల్లాలో 39 మండలాల్లో 70,000 ఎకరాలకు పైగా భూములకు చుక్కలు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వినుకొండ, రేపల్లె, గురజాలలో పెద్దఎత్తున ప్రభుత్వ భూములు కబ్జా అయ్యాయి. సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయ చుట్టూ బాధితులు కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం మాత్రం శూన్యం.

గ్రామ సభలతో సవరణకు అవకాశం

రైతు సేవలో రెవెన్యూ శాఖ పేరుతో ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు గ్రామ సభల్ని ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ సభల్లో మీ భూమి వెబ్‌సైట్‌లో మీ భూమి వివరాలు తెలుసుకోవచ్చు. రికార్డుల్లో తప్పులు ఉంటే సవరణల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫారాలు గ్రామ రెవెన్యూ అధికారి వద్ద అందుబాటులో ఉంటాయి. గ్రామ సభలో మీ ఖాతా వివరాల్ని పరిశీలించుకోవచ్చు. తప్పులు లేని ఆర్‌వోఆర్ ,1బీలను రూపొందిస్తారు. పట్టాదారు ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా, ఆధార్ నంబర్లను సేకరిస్తారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకం కోసం మీ సేవా సెంటరులో దరఖాస్తు చేసుకోవాలి. చుక్కల భూముల క్రమబద్ధీకరణ కోసం ఫారం–3లో ఆర్జీ పెట్టుకోవాలి. జీవో నంబరు 135 ప్రకారం 100 చదరపు గజాలలోపు ఉచిత క్రమబద్ధీకరణ కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి.

రికార్డులతో అధికారులు గ్రామబాట

మండల స్థాయిలో డెప్యూటీ తహసీల్దార్లు, ఏఎస్‌వో, వీఆర్‌వోల ఆధ్వర్యంలో గ్రామాల్లో మండల స్టాటికల్ టీం గ్రామాల వారీగా రికార్డులు సిద్ధం చేస్తారు. మండల ఫీల్డ్ టీంలోని తహసీల్దార్, సర్వేయర్, వీఆర్వో, కంప్యూటర్ అపరేటర్లు గ్రామ సభలో ఫిర్యాదులు, రికార్డులో తప్పుల సవరణ చేస్తారు. వీరి దగ్గర విలేజ్ మ్యాప్, ఆర్ఎస్ఆర్, ఎండీఆర్, ఫెయిర్ అడంగల్, ఎఫ్ ఎంబీ, వెబ్ ల్యాండ్ అడంగల్, ఆర్‌వోఆర్, 1బీ, 22ఎ జాబితా, ఇంతవరకు మీ సేవ, మీ భూమి, మీ కోసంలో వచ్చిన అన్ని ఫిర్యాదులు ఉంటాయి. గ్రామ సభల పర్యవేక్షణ కోసం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నారు. తమ పరిధిలో నియోజక వర్గాల్ని సంబంధిత ఆర్‌డీవోలు సమన్వయం చేసుకొని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారు. జాయింట్ కలెక్టర్ క్రితికా శుక్లా, కలెక్టర్ కోన శశిధర్ ప్రతి రోజూ వచ్చిన ఫిర్యాదులు , ఎంత మేరకు పరిష్కారం చేశారో పర్యవేక్షించనున్నారు. ఈ గ్రామ సభల ద్వారానైనా భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందేమో వేచి చూడాల్సిందే.

చుక్కల భూములకు పరిష్కారం



గ్రామ సభలో దరఖాస్తు చేసుకొంటే చుక్కల భూముల సమస్యలు పరిష్కరిస్తాం. 22(ఏ) జాబితా నుంచి తొలగిస్తాం. 135 జీవో ప్రకారం 100 గజాలలోపు స్థలానికి దరఖాస్తు చేసుకొంటే క్రమబద్ధీకరిస్తాం. భూమి రికార్డులో ఉన్న తప్పుల్ని సరిదిద్దుదాం. గ్రామ సభల్ని ప్రజలు వినియోగించుకోవాలి.

– క్రితికా శుక్లా, జాయింట్ కలెక్టర్

రోడ్డు ప్రమాదంలో 10 మందికి తీవ్ర గాయాలు

పాకాలపాడు (సత్తెనపల్లి) : రోడ్డు ప్రమాదంలో 10 మందికి తీవ్ర గాయాలైన సంఘటన సత్తెనపల్లి మండలం పాకాలపాడు వద్ద శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన 12 మంది వాహనంలో మల్లవరం వివాహానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా వాహనం వేగంగా నడపడంతో పాకాలపాడు సమీపంలో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దొండేటి వర్షారాణి, దొండేటి మరియరాణి, గంజి చిన్నపరెడ్డిలకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. దొండేటి హర్షిత, దొండేటి సంహిత, దొండేటి రాజారెడ్డి, దొండేటి మానస, దొండేటి భాస్కరరెడ్డిలకు గాయాలు కావడంతో స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరిని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం వాటిల్లలేదు. సంఘటనా స్థలాన్ని సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ నజీర్‌బేగ్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎనిమిదో అంతస్తు నుంచి జారిపడి కూలీ మృతి



మృతి చెందిన ఆరునూరు చెన్నయ్య

పెదకాకాని : ఎనిమిదో అంతస్తు నుంచి జారిపడి కూలీ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కంతేరు అడ్డరోడ్డులో శుక్రవారం జరిగింది. ఐజేఎం సంస్థ బహుళ అంతస్తుతో భవన సముదాయాన్ని నిర్మిస్తోంది. బీ బ్లాక్‌లో పనుల్ని కాంట్రాక్టర్ ప్రత్తి ధనలక్ష్మి, ముతామేస్త్రి బత్తుల కాశయ్యాలు చేయిస్తున్నారు. ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలానికి చెందిన పలువురు కూలీలు నిర్మాణంలో పనిచేస్తున్నారు. ఎనిమిదో అంతస్తులో ఇనుప డ్రమ్ముపై నిలబడి ఆరునూరు చెన్నారావు (24) పని చేస్తున్నాడు. డ్రమ్ము అదుపు తప్పడంతో పైనుంచి కింద పడ్డాడు. అతడ్ని చికిత్స నిమిత్తం చినకాకాని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుడి బావ బెల్లంకొండ రంగనాయకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శనివారం సీఐ సీహెచ్. చంద్రమౌళీ తెలిపారు. గతంలో కూడా ఐజేఎం నిర్మాణ సమయంలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ భద్రత చర్యలు తీసుకోవడం లేదని పలువురు కూలీలు, స్థానికులు ఆరోపిస్తున్నారు.

కాంట్రాక్టు క్యారేజీ బస్సుల సీజ్

నగరంపాలెం (గుంటూరు) : రవాణా శాఖకు పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న మూడు కాంట్రాక్టు క్యారేజీ బస్సుల్ని శనివారం సీజ్ చేసినట్టు జిల్లా ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజరత్నం తెలిపారు. హైదరాబాద్ నుంచి చెన్నై, నెల్లూరు, గుంటూరు వస్తున్న మూడు బస్సుల్ని మాచర్ల చెక్‌పోస్టు వద్ద తెల్లవారుజామున తనిఖీ చేయగా, పన్నులు చెల్లించలేదని తెలిసిందన్నారు. మార్నింగ్ స్టార్‌కు చెందిన ఈ బస్సుల్ని సీజ్ చేసి రెండింటిని గుంటూరు ఆర్టీసీ డిపోకు, ఒక దాన్ని రవాణా శాఖ కార్యాలయానికి తరలించామన్నారు. ప్రయాణికుల్ని ఆర్టీసీ బస్సుల ద్వారా గమ్యస్థానాలకు చేర్చామని తెలిపారు. బస్సులు యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు.

మరణంలోనూ జీవం

వంద మంది శత్రువులను చంపితే వీరుడంటారు..అదే ఒక్కరి ప్రాణాలు కాపాడితే దేవుడంటారు..ఇది బాహుబలి -1 సినిమాలో డైలాగ్..అవును కనీసం ఒక్కరి ప్రాణాలనైనా కాపాడే అవకాశం దేవుడు మనకిచ్చాడు. అవయవదానం రూపంలో ఈ అపురూప భాగ్యాన్ని ప్రసాదించి మనలో కొలువై ఉన్న మానవత్వపు దేవుడిని మేల్కొలపమంటున్నాడు. జీవిత చరమాంకంలో మిణుకుమిణుకుమంటున్న ఆశలకు అవయవదానమనే ఊపిరిపోసి ప్రాణదీపం వెలిగించమంటున్నాడు. వారిపైనే ఆధారపడిన కుటుంబాల గుండెల్లో కలకాలం నిలిచిపొమ్మని ఆశీర్వదిస్తున్నాడు. నేడు ఆర్గాన్ డే సందర్భంగా మనమూ అవయవదానం చేద్దాం..మరణానంతరమూ జీవిద్దాం



జీజీహెచ్‌లో గుండె ఆపరేషన్ చేస్తున్న వైద్యులు (ఫైల్)



జీజీహెచ్‌లో గుండె మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తున్న వైద్య బృందం

- అవయవదానంపై అవగాహన అంతంతమాత్రమే
- జీజీహెచ్‌లో తొలి గుండెమార్పిడి ఆపరేషన్
- అవయవాల కోసం ఎదురుచూస్తున్న బాధితులు

గుంటూరు మెడికల్:

అవయవదానంతో మరణంలోనూ జీవించవచ్చు.వివిధ రకాల వ్యాధులు, రోడ్డు ప్రమాదాల కారణంగా జీజీహెచ్‌లో ప్రతి రోజూ పది మందికిపైగా మరణిస్తున్నారు. ఇలా మరణిస్తున్న వారి కుటుంబాల్లో ఎక్కువ మందికి అవయవదానంపై అవగాహన లేదు. దీంతో భౌతికకాయాలను ఖననం లేదా దహనం చేస్తున్నారు. విలువైన అవయవాలను మంటగలిపేస్తున్నారు. ప్రతి ఒక్కరూ గుండె, కిడ్నీలు, కళ్లు, లివర్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాసిస్ అవయాలను దానం చేయొచ్చు. ప్రతి ఏటా ఆగస్టు 13న ఆర్గాన్ డొనేషన్ డే నిర్వహిస్తున్నారు.

అధికారికంగా 385 మంది ఎదురుచూపులు...

రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ కేంద్రంగా 2015 నుంచి జీవన్‌ధాన్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ద్వారా దాత నుంచి అవయవాలు సేకరించి అవసరమైన వారికి అమరుస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 330 మంది కిడ్నీ మార్పిడి, 46 మంది లివర్ మార్పిడి, 9 మంది గుండె మార్పిడి ఆపరేషన్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సకాలంలో వీరికి అవయవాలు అందకపోతే మరణించే అవకాశముంది. ఇప్పటి వరకు 87 మంది అవయవాలను దానం చేసినట్లు జీవన్‌ధాన్ సీఈవో డాక్టర్ గాదె కృష్ణమూర్తి తెలిపారు. కిడ్నీలు 152, లివర్‌లు 73, గుండెలు 26, ఊపిరితిత్తులు 14 సేకరించి ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి అమర్చి నూతన జీవితాన్ని ప్రసాదించినట్లు వెల్లడించారు.

బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్...

బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసే ఆధునిక వైద్య పద్ధతి నేడు అందుబాటులోకి వచ్చిందని గుంటూరు వేదాంత హాస్పిటల్ అధినేత, కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ చింతా రామకృష్ణ తెలిపారు. గతంలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలంటే తప్పనిసరిగా బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వాలన్నారు. 'ఇమ్యూనో ఎషరప్షన్'(immuno adsor pation) అనే ఆధునిక వైద్య పద్ధతి ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన షేక్ మౌలాలీకి ఈ తరహా ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ విధానం ఇప్పటి వరకు ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్‌లలో 20 మందికి మాత్రమే కిడ్నీ ఆపరేషన్లు జరిగాయని, ఏపీలో ప్రథమమని తెలిపారు.

తొలి గుండె మార్పిడి చేసి చరిత్ర సృష్టించారు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో 2016 మే 20న డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో ఉప్పు ఏడుకొండలు అనే వ్యక్తికి తొలి గుండె మార్పిడి ఆపరేషన్ చేశారు. 2016 ఫిబ్రవరిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నారు. నెఫ్రాలజిస్టులు డాక్టర్ గొంది శివరామకృష్ణ, డాక్టర్ డేగలవాణి, యూరాలజిస్ట్ డాక్టర్ బూసం ప్రకాశరావు ఇతర వైద్య బృందం 13 మందికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించారు.

వారు నా దేవుళ్లు..



మొట్టమొదటి గుండె మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి.

నేను కారు డ్రైవర్. గుండె మార్చాలని వైద్యులు చెప్పటంతో నా ఊపరిరి ఆగినంత పనయ్యింది. దీనికి సుమారు రూ. 50 లక్షల వరకు ఖర్చవుతుందని ప్రైవేటు వైద్యులు చెప్పారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం మాది. గుండె ఆపరేషన్ గురించి ఏమి చేయాలో తెలియక ప్రాణాలపై ఆశలు వదిలేసుకున్నాం. ఈ సమయంలో లారీ డ్రైవర్ ఏడుకొండలు గుండె దానం చేశారు. జీజీహెచ్‌లో డాక్టర్ గోఖలే ఉచితంగా ఆపరేషన్లు చేసి నాకు ప్రాణం పోశారు. అందుకే వీరిద్దరే నా దేవుళ్లు. నేను, నా కుటుంబం జీవితాంతం వీరికి రుణపడి ఉంటాం.

– ఉప్పు ఏడుకొండలు, గుంటూరు

స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం

- స్వదేశీ జాగరణ్ మంచ్ కో–ఆర్డినేటర్ శ్రీకృష్ణభగవాన్
- స్వదేశీ జాగరణ్ మంచ్ వెబ్‌సైట్ ప్రారంభం

విజయవాడ(గాంధీనగర్):

ప్రజల్లో స్వదేశీ అభిమానాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ కోట శ్రీకృష్ణభగవాన్ కోరారు. స్వదేశీ వస్తువుల వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించేందుకుగాను శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ పేరిట వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రభుత్వాల అలసత్వం కారణంగా భారతదేశంలో విదేశీ వస్తువుల వాడకం పెరిగిపోయిందన్నారు. చైనా ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌ను శాసిస్తున్నాయని తెలిపారు. ఆక్టోబర్ 6న స్వదేశీ రన్, స్వదేశీ మేళా నిర్వహిస్తామన్నారు. జాగరణ్ మంచ్ కార్యక్రమాల వివరాలు తెలుసుకునేందుకు 9866691292 నంబరును సంప్రదించాలని కోరారు. సమావేశంలో సంస్థ కన్వీనర్ ఎం. నవీన్, ప్రచార ప్రముఖ్ ఉప్పలపాటి. వెంకటరామరాజు, నగర కన్వీనర్ కంతేటి. శ్రీహరి, వి. శ్రీనివాస్, చందు. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ సభ్యులు

దుర్గగుడిలో పవిత్రోత్సవాలు ప్రారంభం



యాగశాలలో గణపతి పూజ చేస్తున్న ఆలయ ఈవో సూర్యకుమారి

విజయవాడ(ఇంద్రకీలాద్రి): శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శనివారం నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకరణ, నిత్య పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతించారు. నటరాజ స్వామి ఆలయ సమీపంలోని యాగశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో సూర్యకుమారి విఘ్నేశ్వర పూజ చేశారు. పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపన, మండప దేవతాహవనం, కుష్మాండ హోమాలు నిర్వహించారు. అమ్మవారితోపాటు మల్లేశ్వరస్వామికి , ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల్లో దేవతామూర్తులకు, ఉత్సవమూర్తులకు పవిత్రధారణ చేశారు. పవిత్రోత్సవాల్లో దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యులు కె.సూర్యలత, సి.హెచ్. సాంబసుశీలదేవి, జి. పద్మశేఖర్‌రావు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల రద్దుకు ప్రభుత్వం కుట్ర

పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు విష్ణు

విజయవాడ(గాంధీనగర్): నిత్యావసర సరుకులన్నీ రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్. విష్ణు కోరారు. రేషన్ కార్డుల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పీవోడబ్ల్యూ, ఇఫ్టూ నగర శాఖల ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తోందన్నారు. బియ్యం రద్దు చేసి ఆ మేరకు నగదును కార్డుదారుని ఖాతాలో వేస్తామనడం వెనుక కార్డుల రద్దు కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. 19లక్షల కార్డుదారులు వివిధ కారణాలతో రేషన్ అందుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన కార్డుల్లో తప్పులు దొర్లాయని తెలిపారు. సర్వర్ పని చేయక కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఎల్‌వీ కుటుంబరావు మాట్లాడుతూ మూడుసార్లు సరుకులు తీసుకోకపోతే కార్డును బ్లాక్‌లిస్టులో పెడతామనడం సరికాదన్నారు. ధర్నాలో పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు కె.విజయ, కార్యదర్శి ప్రేమలత, ఇఫ్టూ నగర అధ్యక్షుడు పి. వెంకటేష్, బి. కోటేశ్వరరావు, జి. వంశీకిరణ్, కె. భాస్కరరావు, జె. లక్ష్మి, పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ స్టార్ శ్రీకాంత్‌కు కారు బహూకరణ



కారు తాళం చేతులను అందుకుంటున్న శ్రీకాంత్

గుంటూరు(నగరంపాలెం): ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రూ. 10 లక్షల విలువైన మహీంద్రా థార్ సీడా కారును బహుకరించారు. శనివారం గుంటూరులోని మహీంద్రా షోరూంలో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజరు ఎస్. కుమార్, టీడీపీ నాయకుడు రాయపాటి రంగబాబు చేతుల మీదుగా శ్రీకాంత్‌కు కారును అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మహీంద్రా కంపెనీ వారు తన పట్ల ఆదరణ చూపటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో షోరూం డీలర్ రాకేష్, రవి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్వర్



విజయవాడ(భవానీపురం): ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాధరపురానికి చెందిన షేక్ అన్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు ఇటీవల ఢిల్లీలో నియామక పత్రాన్ని అందచేసినట్లు అన్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే రాష్ట్రమంతా పర్యటించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

జ్వరాలతో పల్లెలు గజ గజ

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రోగులు



జిల్లాలోని రాజధాని ప్రాంతంలో విషజ్వరాలు ప్రబలి ప్రజలు విలవిలలాడుతున్నారు. పారిశుద్ధ్య లోపం, వైద్యుల పర్యవేక్షణ కొరవడుతుండటంతో అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి ప్రబలుతున్నాయి. తుళ్లూరు ప్రాంతంలో జ్వరాల తాకిడితో గ్రామాలు మంచాన పడుతున్నా జిల్లా వైద్యాధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విషజ్వరాలతో చిన్నారులు కూడా బాధపడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు – సాక్షి గుంటూరు

- జిల్లాలోని రాజధాని ప్రాంతంలో ప్రబలుతున్న విషజ్వరాలు
- తుళ్లూరు మండలంలో ఎక్కువ మంది జ్వరపీడితులు
- గుంటూరు జీజీహెచ్‌లో 34 మందికి చికిత్స
- వీరిలో రెండు డెంగీ కేసులు
- 34 మందిలో 10 మంది చిన్నారులు
- వైద్యశిబిరాల ఊసే పట్టని వైనం
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండని వైద్యులు

రాజధాని ప్రాంత ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. వెరల్, డెంగీ, మలేరియా తదితర రుగ్మతలతో సతమతమవుతున్నారు. గుంటూరు నగరంతో పాటు రాజధాని ప్రాంతంలోని ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ ఉన్న తుళ్లూరు మండల ప్రజలు మంచాన పడుతున్నారు. తుళ్లూరు మండల కేంద్రంతో పాటు, రాయపూడి, పెదపరిమి వంటి గ్రామాల్లో ఇంటికొక జ్వర పీడితుడు ఉన్నాడంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వైరల్ ఫీవర్ ప్రబలుతున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో శుక్ర, శనివారాల్లో 34 మంది జ్వర పీడితులు ఇన్ పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారంటే తీవ్రతను గమనించవచ్చు. వీరిలో ఇద్దరికి డెంగీ ఉన్నట్లు ఇప్పటికే వైద్యులు నిర్ధారించారు. చికిత్స పొందుతున్న వారిలో 10 మంది చిన్నారులు కూడా ఉండటం గమనార్హం. వేమూరు మండలం పెనమర్రు, చావలిలో, జంపని గ్రామాల్లోనూ విషజ్వరాలు ప్రబలుతున్నాయి.



జీజీహెచ్ జనరల్ వార్డులో సెలైన్లు ఎక్కించుకుంటున్న రోగులు

ఆరోగ్య కేంద్రాలపై పర్యవేక్షణ కరువు..

ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జ్వరాల కేసులు అత్యధికంగా నమోదవుతాయని తెలిసినా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పల్లె ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిచాల్సిన వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతోనే వ్యాధులు ప్రబలుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యులు సొంత ఆస్పత్రులు, క్లీనిక్‌ల్లో తిష్ట వేసుకుని ఉండటంతోనే ఈ పరిస్థితి దాపురించిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ఉన్నారా లేదా వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలు పరిశీలించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్న నేపథ్యంలో వైద్య సేవలు అందుబాటులో ఉండటం లేదని గ్రామీణ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామీణులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.

విష జ్వరాలు ఎక్కువ..

1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks
&
Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ శివారు నుంచి ప్రవహించే గుంటూరు చానల్‌లో తూటాకు మధ్య మృతదేహం ఉన్నట్లు స్థానికులు శనివారం తాడేపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పరిశీలించగా ఎటువంటి ఆధారాలు కనిపించలేదు. మృతుని ప్యాంట్ జేబులో టేప్ ఉండడంతో బహుశా కార్పెంటర్ అయి ఉంటాడని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుని వంటిపై బ్రౌన్, తెలుపు నిలువు గీతల చొక్కా, లైట్ బ్లూకలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్ తెలియజేశారు. వీఆర్వో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపడితే 08645–272186కు సమాచారం ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌పై దేశవ్యాప్తంగా కసరత్తు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

నిజాంపట్నం : బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించేలా దేశవ్యాప్తంగా కసరత్తు చేయడం జరుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. మండలంలోని పల్లమెరకలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోదీతో పాటు కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, రామదాసు, మాజీ ప్రధాని దేవెగౌడతో పాటు పలువురు ఎంపీలను కలిసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ప్రధానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలని, దేశవ్యాప్తంగా పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులకు మహాత్మ జ్యోతి బాపూలే పేరుమీదుగా ఫెలోషిప్‌లు ఏర్పాటు చేయాలని కోరటం జరిగిందన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా బీసీ జనాభా గణన చేయించి లెక్కలు బయటపెట్టాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ ప్రజాస్వామ్య ముఖ్య లక్షణం మెజార్టీ ప్రజల సంక్షేమమేనని, దానిలో భాగంగా దేశంలో మూడు వంతులు ఓబీసీలు ఉన్నారని, ఓబీసీకి చట్టబద్ధత కల్పించడం వంటి విషయాలలో కట్టుబడి ఉన్నట్లు వివరించారన్నారు.

ఘనంగా అంబేడ్కర్ అవార్డుల ప్రదానం



దర్శకుడు దిలీప్‌రాజాను సత్కరించి అభినందిస్తున్న మంత్రులు జవహర్, ఆనందబాబు, ఎమ్మెల్యే సూర్యారావు, వర్ల రామయ్య

తెనాలి రూరల్ : డీడీ సప్తగిరి చానల్‌లో ప్రసారమవుతున్న బీఆర్ అంబేడ్కర్ సీరియల్‌లో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అంబేడ్కర్ అవార్డుల ప్రదానోత్సవం శనివారం పట్టణ కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు కె.ఎస్.జవహర్, నక్కా ఆనందబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. లాల లజపతిరాయ్ పాత్రలో నటించిన రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, అంబేడ్కర్ పాత్రధారి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్యతో పాటు ఇతర నటీనటులకు అవార్డులు అందజేశారు. అలాగే సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ దిలీప్‌రాజాను సత్కరించి, అభినందించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ 100 ఎపిసోడ్‌లు చిత్రీకరణ పూర్తయిన అంబేడ్కర్ సీరియల్‌ను డీడీ సప్తగిరితో పాటు అన్ని ప్రముఖ చానళ్లలో ప్రసారం చేయాలన్నారు. దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ అంబేడ్కర్ బాల్యం, విద్యాభ్యాసం, విదేశీయానం, అంతిమ జీవితం వంటి అన్ని ఘట్టాలనూ సీరియల్‌లో స్పృశించినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రామారావు, మున్సిపల్ కమిషనర్ కె. శకుంతల పాల్గొన్నారు.

- బందరు రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం
- హఠాత్తుగా పోరంకిలో భవనాల తొలగింపు
- ప్రతిఘటించిన బాధితులు
- భారీగా పోలీసుల మోహరింపు

పోరంకిలో ఉద్రిక్తత

పెనమలూరు సెంటర్‌లో హోటల్ తొలగిస్తున్న దృశ్యం



పెనమలూరు మండలం పోరంకి గ్రామ పరిధిలో జాతీయ రహదారి బందరు రోడ్డు విస్తరణ పనులు శనివారం హఠాత్తుగా చేపట్టారు. ఉదయాన్నే రెవెన్యూ, పోలీసులు ఎన్‌హెచ్‌ఐ, ఇతర శాఖల అధికారులు పెద్ద ఎత్తున వచ్చి పది పొక్లెయిన్‌లతో బందరు రోడ్డు పక్కన ఉన్న బహుళ అంతస్తు భవనాలు, హోటళ్లు, దుకాణాలు, ఇతర నిర్మాణాలను నేలమట్టం చేశారు. అయితే ఈ చర్యలను భూ, భవన యజమానులు తీవ్రంగా ప్రతిఘటించటంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.



పోలీసులతో బాధితుల వాగ్వాదం



పోరంకిలో మోహరించిన పోలీసులు

పెనమలూరు

పెనమలూరు మండలంలో బందరు రోడ్డు కానూరు, పోరంకి, గంగూరు, గోసాల గ్రామాల్లో విస్తరించి ఉంది. అయితే పోరంకి గ్రామం మినహా ఇతర గ్రామాల్లో బందరు రోడ్డు విస్తరణకు లైన్ క్లియర్ అయింది. పోరంకి గ్రామంలో మాత్రం నష్టపరిహారం విషయంలో భూ, భవన యజమానులకు అధికారులకు ఏకాభిప్రాయం కుదరక పోవటంతో వివాదంలో ఉంది. ఈ వివాదం కొనసాగుతున్న సమయంలో అధికారులు ఒక్కసారిగా రంగంలోకి దిగి కట్టడాలను నేలమట్టం చేశారు.

నాలుగు రోజుల సెలవు చూసుకుని..

భూ, భవన యజమానులకు, అధికారులకు పరిహారం విషయంలో రాజీ కుదరక పోవటంతో విస్తరణకు ఆటంకంగా ఉంది. దీంతో శని, ఆది, సోమ, మంగళవారాలు సెలవు దినాలు కావటంతో అధికారులు ఈ అవకాశం చూసుకుని బందరు రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించారు. బాధితులు ఎవ్వరు కోర్టు స్టేకు వెళ్లకుండా అధికారులు పక్కా ప్రణాళికతో భవనాలు తొలగింపు చేపట్టి చాలా కాలంగా వివాదంగా ఉన్న సమస్యకు తెరదించారు.

పోరంకిలో తొలగించనున్న 90 నిర్మాణాలు..

పోరంకి గ్రామంలో బందరు రోడ్డు విస్తరణకు 90 నిర్మాణాలు తొలగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే దాదాపు 150 మంది బాధితులు ముందుకు వచ్చి తమ సహకారం తెలిపారు. మరో 102 మంది రోడ్డు పరిహారం తీసుకోవటానికి ముందుకు రాక పోవడంతో అధికారులు ఈ చర్యలకు పాల్పడ్డారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అమరావతి గృహాలకు దరఖాస్తుల ఆహ్వానం



బీఎల్ చెన్నకేశవులు

తుళ్లూరు : తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాయం లో 27 రాజధాని గ్రామాల్లో నివేశన స్థలం, ఇళ్లు లేని నిరుపేదలకు జీ ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్‌లలో లబ్ధిదారుల స్థోమతను బట్టి సింగిల్ బెడ్ రూం, లేదా డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు పొందేందుకు లబ్ధిదారుల నుంచి సీఆర్‌డీఏ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాల్లో 5,024 మందికి ఇళ్లు కట్టించేందుకు ఏపీటిడ్‌కో సంసిద్ధం రంగం సిద్ధం చేస్తుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తు దారులు పూర్తి సమాచారంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించి, లబ్ధిదారులు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంది. ఇందుకు గానూ ఆధార్, రేషన్ కార్డులతో పాటు పాస్ పోర్ట్ ఫొటో, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్‌లు ఇవ్వాల్సి ఉంది.

24న అమరావతి గృహ లబ్ధిదారుల తుది జాబితా విడుదల

సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ రాజధాని 27 గ్రామాల్లో ఉన్న సీఆర్‌డీఏ కార్యాలయాల్లో ఈ నెల 7వ తేదీ నుంచి 17 వరకు అమరావతి గృహ లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం 18వ తేదీ నుంచి 19 వరకు దరఖాస్తులు పరిశీలిస్తామని చెప్పారు. ఇదే క్రమంలో 21 నుంచి 23వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ఉన్న సీఆర్‌డీఏ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాలను విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించారు. అనంతరం ఈ నెల 24న తుది జాబితాను ప్రకటించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని 21 సంవత్సరం నుంచి 60 సంవత్సరాలలోపు ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెలవు రోజుల్లో కూడా సీఆర్‌డీఏ కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు.

రూ.2,500 పింఛను అందక అవస్థలు

తుళ్ళూరు : రాజధానిలోని 27 గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చే రూ.2,500 అమరావతి పింఛను మూడు నెలలుగా అందక లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సీఆర్‌డీఏ కార్యాలయాల చుట్టూ తిరిగి మొరపెట్టుకుంటున్నా అధికారులు కనికరించడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు కూడా డబ్బులేక అల్లాడుతున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా సీఆర్‌డీఏ అధికారులు స్పందించి వెంటనే పింఛను ఇవ్వాలని కోరుతున్నారు.

అజెండాలో చిలపనూలు పన్ను రద్దు అంశాన్ని చేర్చాలి


గుంటూరు ఎడ్యుకేషన్ : హైదరాబాద్‌లో త్వరలో జరుగనున్న జీఎస్టీ జాతీయ కౌన్సిల్ సమావేశపు అజెండాలో చేనేతలకు భారంగా మారిన చిలప నూలుపై విధించిన ఐదు శాతం జీఎస్టీని రద్దు చేసే అంశాన్ని చేర్చాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై.కోటేశ్వరరావు (వైకే) ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేనేత సంఘాలు, ప్రజా సంఘాలు, వ్యాపార, వాణిజ్య సంఘాలు ఈ పన్ను రద్దుకు డిమాండ్ చేస్తూ ఆందోళనలు సైతం నిర్వహించాయని పేర్కొన్నారు. చిలప నూలుపై పన్ను విధింపుతో ఇప్పటికే అంపశయ్యపై ఉన్న చేనేత వృత్తిని ఉరికొయ్యవైపు దకు చేర్చేందుకు ఉపకరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రణాళిక సంఘ నిర్ణయానికి, చేతి వృత్తులను రాజ్య వ్యవస్థ ప్రోత్సహించాలన్న రాజ్యాంగంలోని 43వ ఆర్టికల్‌కు ఈ పన్ను విధింపు వ్యతిరేకమని స్పష్టం చేశారు.

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి



కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.

ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా




లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్రృ జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3





గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant




d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య
50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



గుంటూరు । ఆదివారం । ఆగస్టు । 13 । 2017 సాక్షి

విశాఖపట్నంకు చెందిన మహిళ తమ బంధువుల ఇంటికి వచ్చి మళ్లీ తిరిగి వెళ్లేందుకు ఉదయం 9 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు వచ్చింది. ఎంత సేపటికి వైజాగ్‌కు వెళ్లే బస్సు రాకపోవడంతో అక్కడున్న సిబ్బందిని బస్సు కోసం ఆరా తీసింది. అతను ఇప్పుడెక్కడుందమ్మా రాత్రి 8 గంటలకు వైజాగ్‌కు వెళ్లే బస్సు వచ్చేది. ఆ మాట వినడంతో మహిళ కంగుతింది. అలాగే చీరాల వెళ్లేందుకు బస్సుల్లేక ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. ఎంతో సేపటికి ఆర్డినరీ బస్సు రావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఇలాంటి సంఘటనలు ఎన్నో శనివారం గుంటూరు బస్టాండ్‌లో చోటుచేసుకున్నాయి. వరుసగా



చీరాల బస్సు ఎక్కే సమయంలో తొక్కిసలాట

నాలుగు రోజులు సెలవులు రావడంతో ఎక్కువ మంది ప్రయాణాలకు సిద్ధమయ్యారు. ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేయకపోవటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

కస్సు బస్సు

- వరుస సెలవులతో బస్టాండ్ కిటకిట
- అదనపు సర్వీసుల ఏర్పాటులో విఫలం
- ఆర్టీసీపై ప్రయాణికుల ఆగ్రహం

పాత గుంటూరు: ఆర్టీసీని ఆదరించండి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం.. ఆదాయం కన్నా ప్రయాణికుల శ్రేయస్సే ముఖ్యం.. అని ప్రచారం చేసే ఆర్టీసీ అధికారుల పనితీరును చూసి ప్రయాణికులు విస్తుపోతున్నారు. దూర ప్రాంతాలకు బస్సులను తిప్పడంలో అధికారులు విఫలమవుతున్నారని బాహాటంగా చెబుతున్నారు. నష్టాలను తగ్గించేందుకు బస్సులను తగ్గించి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం సమంజసంకాదని ప్రజలు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చేసేదేమీ లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, విద్యార్థులు తమ సొంత ఊళ్లకు, బంధువుల ఊళ్లకు పయనమయ్యారు. దీంతో శనివారం గుంటూరు బస్టాండ్ ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసింది. రెండో శనివారం, ఆదివారంతో పాటు, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో వరుసగా నాలుగు రోజుల సెలవులు వచ్చాయి. బదిలీలపై దూరప్రాంతాల్లో విధులు నిర్వహించే వారు వరుస సెలవులతో ఎంతో ఉత్సాహంతో తమ సొంత ఊళ్లకు ప్రయాణమయ్యారు.

బస్సుల్లేక ఇబ్బందులు..

నెల్లూరు, వైజాగ్, ఒంగోలు, రాజమండ్రి, హైదరాబాద్, తిరుపతి వెళ్లేందుకు సమయానికి బస్సుల్లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ ఆన్‌లైన్ టిక్కెట్లు ముందస్తుగానే అయిపోవడం, సెలవు దినాల్లో బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. గంటల తరబడి బస్టాండ్‌లో వేచి ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు సెలవు రోజుల్లో బస్సు సర్వీసులను పెంచకుండా ఆదాయాన్ని పెంచుకునేందుకు నిత్యం తిరిగే బస్సులతోనే సరిపెట్టడం భావ్యం కాదన్నారు.

వైజాగ్ బస్సు రాత్రి 8 గంటలకంట



ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బస్టాండ్‌లో వేచి ఉండాల్సిందేనా. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు ఉండవు. రాష్ట్ర రాజధానిలోని బస్టాండ్‌లో వైజాగ్‌కు వెళ్లే బస్సు సకాలంలో లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. బస్సు సర్వీసులను పెంచితే బాగుంటుంది.

– అమృతవల్లి. వైజాగ్, ప్రయాణికురాలు

చీరాలకు వెళ్లేందుకు బస్సు రాలేదు



గంటకుపైగా బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉన్నాం. చీరాలకు వెళ్లే బస్సు రాలేదు. తీరా వచ్చిన ఒక్క ఆర్డినరీ బస్సు కోసం వందమందికిపైగా ప్రయాణికులు ఒరేసారి ఎక్కడంతో తొక్కిసలాట జరిగింది. అధికారులు బస్సు సర్వీసులు పెంచాల్సిన ఆవశ్యకత ఉంది.

– గిరి, ప్రయాణికుడు, గుంటూరు

కిలో రూ.23కే ఉల్లిపాయలు

సాక్షి, అమరావతి బ్యూరో : గుంటూరు, తెనాలి ప్రాంతాల్లోని రైతు బజార్‌లలో ఉల్లిపాయలు కిలో రూ. 23లకే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెట్ ఏడీ వరలక్ష్మి తెలిపారు. ఆదివారం నుంచి రైతు బజార్‌లలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ఉల్లిపాయలు వినియోగదారులకు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. బయట మార్కెట్‌లో కిలో రూ. 40లు ఉన్న నేపథ్యంలో వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీసీహెచ్‌గా డాక్టర్ ప్రసన్నకుమార్

గుంటూరు మెడికల్ : ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయ కర్తగా (డీసీహెచ్)గా కంటి వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్ ప్రసన్నకుమార్ శనివారం విధుల్లో చేరారు. డీసీహెచ్ గా పనిచేస్తున్న డాక్టర్ శ్రీదేవి పనితీరు బాగోలేదని ప్రభుత్వం 2015 నవంబర్‌లో సరెండర్ చేసింది. దీంతో నాటి నుంచి జిల్లా సమన్వయకర్త పోస్టు ఖాళీగా ఉంది. ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ రమేష్‌ను కలిసి డాక్టర్ ప్రసన్నకుమార్ జాయినింగ్ అందజేశారు.

సెంచరీతో చెలరేగిన రషీద్

- మొదటి ఇన్నింగ్స్‌లో 161 పరుగుల ఆధిక్యం
- విజయం దిశగా గుంటూరు జట్టు





బ్యాటింగ్ చేస్తున్న గుంటూరు జట్టు క్రీడాకారులు (ఇన్‌సెట్లో) సెంచరీ సాధించిన రషీద్

నరసరావుపేట రూరల్ : ఆంధ్రాపబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఏసీఏ, ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అండర్–16 అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో గుంటూరు–శ్రీకాకుళం జట్ల మ్యాచ్ రెండో రోజుకు చేరింది. రెండు వికెట్ల నష్టానికి 25 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జిల్లా జట్టు కెప్టెన్ రషీద్ సెంచరీతో చెలరేగడంతో 308 పరుగులకు ఆలౌట్ అయింది. గుంటూరు జట్టులో రషీద్ 122, అఖిల్ 37, జయసూర్య 34, అక్షయ్ 24 పరగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో గుంటూరు జట్టుకు 161 పరుగుల ఆధిక్యత లభించింది. మ్యాచ్‌ను ఆంధ్రా అండర్–16 సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్‌ఎన్ ప్రసాదరెడ్డి, అండర్–16 జిల్లా సెలక్టర్లు టి.అమర్‌నాథ్, శరత్, రమేష్, ఏసీఏ కోచ్ కృష్ణారావు, గ్రౌండ్ కోఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

నూతన పరిశోధనలకు ప్రణాళిక



సమావేశంలో డాక్టర్ దామోదర్‌నాయుడు తదితరులు

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి 280వ సమావేశం గుంటూరు గోరంట్ల గ్రామంలోని లాంఫాం వ్యవసాయ పరిశోధనా క్షేత్రంలోని వర్సిటీ నూతన అడ్మిన్ బ్లాకులో శనివారం నిర్వహించారు. సమావేశానికి వర్శిటీ ఉపకులపతి డాక్టర్ వి.దామోదర్‌నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రానున్న కాలంలో వర్శిటీ అభివృద్ధికి, విద్యార్థులు, ఉద్యోగుల ఉన్నతికి చేపట్టాల్సిన చర్యలను చర్చించారు. అదేవిధంగా నూతన పరిశోధనలకు తీసుకోవాల్సిన ప్రణాళికలు చర్చించారు. రైతులు వర్షాభావ పరిస్థితుల నుంచి బయటపడే విధంగా నూతన ఆవిష్కరణలు ఉండాలని తీర్మానించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం

గుంటూరు ఎడ్యుకేషన్ : స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) వ్యవస్థాపక దినోత్సవం బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా వికాస వేదిక కన్వీనర్ జి.ప్రభుదాస్ ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య కాంస్య విగ్రహానికి యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎన్.తాండవ కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుదాస్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే సీపీఎస్ వంటి సమస్యలు పరిష్కారానికి తోడ్పతాయని తెలిపారు. కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, గౌరవ అధ్యక్షుడు ఎం.డి.గౌస్, సహ అధ్యక్షుడు జి.విజయసారథి, బి.ఆదిలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, సుందరరావు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిహారం అందేవరకు పోరాటం

అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కరిముల్లా



సమావేశంలో మాట్లాడుతున్న కరిముల్లా

అచ్చంపేట : అగ్రిగోల్డ్ కస్టమర్స్‌కు, ఏజెంట్స్‌కు పరిహారం అందేవరకు పోరాడతామని అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా అన్నారు. స్థానిక శివాలయం ఆవరణలో శనివారం జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందులో భాగంగానే ఈనెల 16 నుంచి సెప్టెంబరు 15 వరకు నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు చైతన్య యాత్రలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. 16న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమయ్యే ఈ యాత్ర సెప్టెంబర్ 15న అనంతపురం జిల్లా హిందూపురంలో ముగుస్తుందన్నారు. బస్సు జైత్రయాత్రలో బాధితులంతా పాల్గొన్నాలని కోరారు. సీపీఐ మండల శాఖ కార్యదర్శి పున్నా కోటేశ్వరరావు, నాయకులు సంపంగుల ఏడుకొండలు, మల్లెల నాగేశ్వరరావు, బొమ్మిశట్టి జోజప్ప, సీపీఐ మహిళా సమైఖ్య సభ్యురాలు ఎం.అచ్చమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్ : గుంటూరు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి.గురుదత్, కార్యదర్శి ప్రవీణ్ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల బాలికల, పురుషుల, మహిళల విభాగాల్లో జరిగే పోటీల్లో 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

దేశ చరిత్రలో క్విట్‌ఇండియా నినాదం ఒక శాంతియుత తిరుగుబాటు బావుటా.. భారతీయుల ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో నిలిచిన స్వాతంత్ర కాంక్షకు ప్రతీక.. గాంధీ మహాత్ముడి పిలుపు మేరకు 1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయులు మోగించిన రణన్నినాదం. ఆ ఉద్యమ పథంలో తెనాలి వీరులదీ ఒక ధీర గాథ. 1942 ఆగస్టు 12న ఏడుగురు ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘన చరిత. వారి సంస్మరణకు శనివారం తెనాలి పట్టణం వేదికైంది. - తెనాలి అర్బన్



మీ త్యాగం నిత్య చైతన్య స్ఫూర్తి

- ‘క్విట్‌ఇండియా’లో తెనాలిలో ఏడుగురి ప్రాణత్యాగం
- 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అమరవీరులకు నివాళి
- తెనాలిలో సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు, మంత్రులు, ఎమ్మెల్సీ



విద్యార్థుల నృత్య ప్రదర్శన..



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

తెనాలి పట్టణంలోని రణరంగ్ చౌక్‌లో స్వాతంత్ర్య సమర యోధులు, రాష్ట్ర మంత్రులు, పట్టణ ప్రముఖులు, ఎన్‌సీసీ కమాండెంట్లు, ఎమ్మెల్సీలు, విద్యార్థులు శనివారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్‌లోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా రణరంగ్ చౌక్‌కు చేరుకున్నారు. అక్కడ అమరవీరుల స్థూపాల వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచారు. తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

అహింస మార్గాన్ని అనుసరించి..

క్విట్ ఇండియా ఉద్యమంలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలు పణంగా పెట్టి తెనాలి కీర్తిని ప్రపంచానికి చాటారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.శామ్యూల్ జవహర్ కొనియాడారు. నాటి స్వాతంత్ర్య సమర యోధులు అహింస సిద్ధాంతాన్ని అవలంబించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శాంతియుతంగానే అభివృద్ధికి పాటుపడుతోందన్నారు. రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమాన్ని అమరుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య వాంఛతో తెనాలిలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలొడ్డారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కంఠమనేని శకుంతల, కృష్ణ బలిజ, పోసల సహకార సమైక్య చైర్‌పర్సన్ కావేటి సామ్రాజ్యం, జెడీసీసీ బ్యాంకు చైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, 22వ ఎన్‌సీసీ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జావెద్ మాట్లాడారు.


స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం..



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రులు జవహర్, ఆనందబాబు, ఎమ్మెల్సీ రామకృష్ణ

స్వాతంత్ర్య సమరయోధులు పావులూరి శివరామకృష్ణయ్య, వేములపల్లి వామనరావు, రాంపిళ్ల నర్సయ్యమ్మ, మెర్నేని నాగేశ్వరరావు, గద్దె సత్యనారాయణ, చెరుకూరి నరసింహారావు, రాంపిళ్ల జయప్రకాష్, చెన్నుపాటి విద్య, పత్తిపాటి శేషయ్య, నంబూరు నరసింహారావు, ఉప్పలూరి మల్లికార్జునశర్మతో పాటు మరికొంతమందిని సన్మానించారు. ముందుగా దేశభక్తి గీతాలకు విద్యార్థులు, కళాకారులు నృత్యప్రదర్శనలిచ్చి అలరించారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.నరసింహులు, డీఎస్పీ జి.వి.రమణమూర్తి, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, ఎన్‌సీసీ అధికారులు, ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

‘ముక్కాలు’ గ్రంథావిష్కరణ



గ్రంథావిష్కరణలో కృత్తివెంటి, బుద్ధప్రసాద్, పూర్ణచందు

అవనిగడ్డ: గ్రామీణ ప్రాంతాల్లో యువ సాహితీకారులను ప్రోత్సహించేందుకు ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని గాంధీ క్షేత్రంలో శనివారం దివిసీమ సాహితీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జీవీ పూర్ణచందు రచించిన ముక్కాలు గ్రంథావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదికి 96 అవార్డులు అందిస్తామని ప్రకటించారు. 30 ఏళ్ల లోపు వయస్సు ఉన్న కవులు, సాహితీ ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ నుంచి చేపట్టే సాహితీ ప్రోత్సాహక కార్యక్రమాలతో గ్రామీణ ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. అనంతరం ముక్కాలు గ్రంథాన్ని డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాద్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు పరిచయం చేశారు. అనంతరం ముక్కాలు ఆంగ్లానువాదకుడు జె.ఎస్.మూర్తి (విహారి), హిందీ అనువాదకుడు డాక్టర్ మాదిరాజు రామలింగేశ్వరరావును సత్కరించారు. సభకు కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి అధ్యక్షుడు దీర్ఘాసి విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే విజయం

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని



నందిగామ: ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని వెంకటరామారావు అన్నారు. నందిగామలో శనివారం మూడు రోజుల కోస్తా జిల్లాల స్థాయి సైద్ధాంతిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యాజమాన్యాల దోపిడీ పాలన అంతం కావాలంటే కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉంటే యాజమాన్యాల దోపిడీని అరికట్టవచ్చన్నారు. దేశంలోనే మొట్టమొదటి కార్మిక వర్గం ఏఐటీయూసీ అని గుర్తు చేశారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటి ఉంటామన్నారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సూర్యదేవర నాగేశ్వరరావు కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సత్తార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర



నాటకంలో ఓ సన్నివేశం..

విజయవాడ కల్చరల్: నగరంలోని దుర్గాపురం ఘంటసాల సంగీత కళాశాలలో శనివారం కళాకారులు ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం సాంతం ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సహృదయ నాటక సేవా సంస్థ సంయుక్తంగా చేపట్టిన ఈ ప్రదర్శన ఆహూతులను ఆలోచింపజేసింది. హరిశ్చంద్రుడిగా కోటేశ్వర రావు, విశ్వామిత్రుడిగా ఇవటూరి ప్రసాద్, చంద్రమతిగా లక్ష్మి నటించి మెప్పించారు. సురేష్, శేఖర్ వాద్య సహకారం అందించారు. కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున యాదవ్, మాజీ శాసనసభ్యుడు సుబ్బరాజు, సహృదయ సేవా సమితి నిర్వాహకుడు మండల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

నవహారతుల ప్రథమ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం: నవ హారతుల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం నియోజకవర్గంలోని పవిత్ర సంగమం వద్ద నిరాడంబరంగా సాగాయి. దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయం, డీఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో నూతన హంగులతో వేంకటేశ్వరుని ఆలయం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పలువురు మహిళలు నదిలో దీపాలు పూజలు చేశారు. వేద పండితులు హారతులిచ్చారు. మంత్రి ఉమా మాట్లాడుతూ పవిత్ర సంగమంతో కృష్ణా తీరం సస్యశ్యామలం అవుతుందన్నారు. అనంతరం 300 మంది కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనూరాధ, దుర్గగుడి ఈవో సూర్యకుమారి, ట్రస్ట్ అధ్యక్షుడు గొరంగబాబు పాల్గొన్నారు.

ఏంటీ....సీసీ కెమెరానా ?



ఈ టీ స్టాల్‌లో కప్పు కప్పుకీ ఓ లెక్కుంది.. ఎందుకంటే ప్రతి కప్పుపై ఓ లుక్కుంది. సిప్పు సిప్పులో మజా ఆస్వాదించే కస్టమర్లతో పాటు చీప్ ట్రిక్స్ వేసే చిల్లరగాళ్ల వరకు ఈ టీ స్టాల్‌లో బందీ కావాల్సిందే.. ఏంటి ఇదేమైనా జైలా అనుకుంటున్నారా ? ఒక్కసారి తల పైకెత్తి చూడండి.. అదిగో నిఘానేత్రం.. మీ చిత్రాన్ని రికార్డు చేసేసింది.. అవును మరి అపార్ట్‌మెంట్లు, బడా హోటళ్లు, లాడ్జిలు, వ్యాపార సముదాయాల్లో దర్శనమిచ్చే సీసీ కెమెరా ఇక్కడా ఏర్పాటైంది. కమ్మని కాఫీతో పాటు స్టాల్ చుట్టూ ఉన్న ప్రాంతాన్నీ నిత్యం వడబోస్తోంది. ఈ ఆలోచన వచ్చిన టీ స్టాల్ యజమాని వెంకట్‌కు పోలీసులు, సామాన్య ప్రజల అభినందనల రుచి చూపిస్తోంది. - పిడుగురాళ్ల


‘తల్లికి వందనం’



నవమాసాలు మోసి, తన ప్రాణాలు సైతం పణంగా పెట్టి బిడ్డకు జన్మనిచ్చేది తల్లి. అటువంటి తల్లికి ఎంత సేవ చేసినా తీరనిది ఆమె రుణం. అంతటి ప్రాధాన్యత ఉన్న తల్లి పాదాలు కడిగి దీవెనలు బిడ్డలు పొందేలా స్కాలర్స్ పాఠశాల శనివారం ‘తల్లికి వందన’ కార్యక్రమం నిర్వహించింది. భావి పౌరులకు కన్నతల్లి విలువ తెలియజేసింది. - పిడుగురాళ్ల

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ



బాపట్ల టౌన్ : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలి ఓటమి భయంతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా నంద్యాలలోనే తిష్టవేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని రామానగర్‌లో ఓ శుభకార్యానికి హాజరైన ఆయన శనివారం బాపట్లలో విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ప్రజాక్షేత్రంలో ఎక్కడ ఓడిపోతామోనన్న భయంతో ఏకంగా రూ. 1,600 కోట్ల విలువ చేసే పనులకు హడావుడిగా శంకుస్థాపనలు చేశారన్నారు. నాడు నంద్యాలలో ప్రధాన సమస్య అయిన రోడ్లను వెడల్పు వేయడంపై అనేక పర్యాయాలు అడిగినప్పటికీ డబ్బులు ఎక్కడున్నాయి అనే సమాధానాలు చెప్పిన చంద్రబాబు, నేడు నంద్యాల ప్రజలు అడగకుండానే కోట్ల నిధులు ఖర్చుపెడుతున్నారన్నారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు అవే మోసపూరిత హామీలతో నంద్యాల ప్రజలకు వెన్నుపోటు పొడవడానికి సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరగలేక అవస్థలు

- ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన లేమి
- ఈ–పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు
- గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు
- అవస్థలు పడుతున్న అన్నదాతలు



ఎరువులు



ఎరువుల షాపులో వేలిముద్రలు తీసుకుంటున్న దృశ్యం

పిడుగురాళ్ల టౌన్ :

ఈ–పాస్ యంత్రాలు, బయోమెట్రిక్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలు జరిపే ప్రక్రియ జిల్లాలో అమలులోకి వచ్చింది. ఈ విధానంపై వ్యవసాయశాఖ అధికారులు ఎరువుల డీలర్లు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అయినా రైతులు పూర్తిస్థాయిలో దీనిపై చైతన్య వంతులు కాలేదు. ఫలితంగా ఈ నెల ఒకటి నుంచి అమలులోకి వచ్చిన ఈ విధానం సమర్థవంతంగా అమలుకు నోచుకోవడంలేదు. దీనికి రైతు ఆధార్ కార్డు తప్పనిసరి. ఈ విషయం తెలియక ఎరువుల కోసం మార్కెట్‌లో డీలర్ వద్దకు వెళ్లిన రైతును ఆధార్ కార్డు లేదా ఆధార్ నంబరు అడిగితే మరలా వ్యయ ప్రయాసలకోర్చి ఇంటికి వెళ్లి తీసుకురావాల్సి వస్తుంది. తీరా తీసుకువచ్చాక సర్వర్, సిగ్నల్ వంటి సాంకేతిక ఇబ్బందులు కారణంగా గంటల సమయం వృథా అవుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో, మండలంలో ఈ–పాస్ పని పూర్తవుతుండగా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఎక్కువ సమయం పడుతుందని డీలర్లు చెబుతున్నారు.


డీలర్ స్టాకు వివరాలు యంత్రాల్లో నమోదు..

ఈ విధానం అమలుకు రిటైల్ డీలర్లందరికి ఈ–పాస్ యంత్రాలు సరఫరా చేశారు. వాటిలో డీలర్ వద్ద ఉన్న ప్రారంభ నిల్వ స్టాకు వివరాలు వ్యవసాయ అధికారులు నమోదు చేశారు. ప్రారంభ స్టాకు నమోదు అనేది అతి ముఖ్యమైంది. ఇది ఒకసారి నమోదు చేసిన తర్వాత మార్పు, చేర్పులకు యంత్రం అనుమతించదు. అందువల్ల అతి జాగ్రత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది. దీనిపైనే తదుపరి ఎరువుల స్టాకు రిపోర్టులు ఆధారపడి ఉంటాయి. ఒకసారి యంత్రం (ఈ–పాస్) ద్వారా డీలరు అమ్మకాలు ప్రారంభిస్తే తిరిగి ప్రారంభ నిల్వ మార్పుకు ఎరువుల మంత్రిత్వశాఖ– న్యూఢిల్లీ వారి ఆమోదంతోనే అవకాశం ఉంటుంది. అందువల్ల డీలర్లు ఈవిషయంలో చాలా జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు. ఎరువుల కొనుగోలుకు వెళ్లే రైతు విధిగా తన ఆధార్‌కార్డు లేదా ఆధార్ నెంబరు తీసుకువెళ్లాలి. ఒకరి కార్డు మరొకరు తీసుకెళ్లడం కుదరదు. ఎందుకంటే కార్డు నంబరు, బయోమెట్రిక్ (వేలిముద్ర) మ్యాచ్ అవ్వాలి.

ప్రత్యక్ష రాయితీ బదిలీ..

ఎరువులను ఈ–పాస్ ద్వారా విక్రయించే విధానాన్ని ‘డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్’ (ప్రత్యక్ష రాయితీ బదిలీ) అంటారు. ఈ విధానం వల్ల ఎరువుల తయారీ ప్లాంట్ నుంచి వెళ్లిన స్టాకు ఏ రిటైలర్ ద్వారా రైతుకు ఎంత చేరిందో ప్రభుత్వానికి పారదర్శకంగా కనిపిస్తుంది. తద్వారా ప్రతి బస్తాకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ రిటైలర్ రైతుకు విక్రయించిన అనంతరమే కంపెనీ దారునికి అందుతుంది. గతంలో రిటైలర్‌కు స్టాకు సరఫరా చేసిన వెంటనే ప్రభుత్వం రాయితీ తయారు దారునికి అందేది. ఇప్పుడు రైతు ఈ–పాస్ ద్వారా కొనుగోలు చేసిన తరువాతే రాయితీ కంపెనీ ఖాతాకు చేరుతుంది.

కష్టపడేవారికి వేలిముద్రలు ఎలా పడతాయి



రైతులు రోజు పొలం పనులకు వెళుతుంటారు. మట్టి, రాళ్లతోనే మా పని.. అలాంటి మాకు వేలిగీతలు అరిగిపోతూ ఉంటాయి. ఇప్పుడు కొత్తగా ఆధార్ అంటూ ఎరువుల కొట్లోకూడా అడుగుతున్నారు. సరే అని ఆధార్ తెచ్చుకుంటే వేలిముద్రలు పడక ఆలస్యమవుతుంది. ఆధార్ వల్ల ఉపయోగమేమోకాని రైతులకు ఇబ్బందులున్నాయి.
– షేక్ మౌలాలి, తుమ్మలచెరువు

ఎరువులకు కూడా ఆధార్ అంటున్నారు



ఎరువులు తీసుకునేందుకు షాపునకు వెళితే కొత్తగా ఆధార్ కార్డు అడుగుతున్నారు. పని మీద పట్టణానికి వచ్చినప్పుడు ఎరువులు కూడా తీసుకెళుతూ ఉంటాం. షాపునకు వెళితే ఆధార్ ఉండదు. ఆధార్ ఉంటేనే ఎరువులు ఇస్తున్నారు. మళ్లీ గ్రామానికి వెళ్లి ఆధార్‌కార్డు తెచ్చుకోవాల్సి వస్తుంది. వేలిముద్రలు పడక అరగంట ఉండాల్సి వస్తుంది. ముసలివారికి వేలిముద్రలు ఎలా పడతాయి.
– అంచూరి జయమ్మ, తుమ్మలచెరువు

సీతారాంపురం క్వారీలో భారీ బ్లాస్టింగ్‌లు

- తీవ్రంగా గాయపడ్డ బాలకార్మికుడు
- గోప్యంగా వైద్యం అందిస్తున్న తెలుగు తమ్ముళ్లు



సీతారాంపురం క్వారీ (ఫైల్)

పిడుగురాళ్ల టౌన్ :

పట్టణ శివారు కొండమోడు గ్రామ సమీపంలో సీతారాంపురం మైన్స్‌లో భారీ పేలుళ్లకు ఓ బాలకార్మికుడు తీవ్రంగా గాయపడ్డ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సీతారాంపురం క్వారీలో ముగ్గురాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. మూడేళ్లుగా తెలుగు తమ్ముళ్లు యథేచ్ఛగా అక్రమతవ్వకాలు జరుపుతున్నా పట్టించుకునే అధికారే లేడు. ఆ వైపుగా వెళ్లాలన్నా అధికారులు సాహసం చేయరు. దీంతో తెలుగు తమ్ముళ్లు విచ్చలవిడిగా భారీ పేలుళ్లు జరుపుతూ, తవ్వకాలు నిర్వహిస్తున్నారు. కార్మికులే పేలుళ్లు జరపడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. శుక్రవారం పిడుగురాళ్లలోని లెనిన్‌నగర్‌కు చెందిన చల్లా కృష్ణంరాజు తన కుమారుడు 11 సంవత్సరాల నాగమల్లికార్జునరావుతో ముగ్గురాయి క్వారీలో పనికి వెళ్లారు. పేలుళ్లు జరపడం వల్ల శరవేగంగా వచ్చిన ఓ రాయి బాలకార్మికుడు నాగమల్లికార్జునరావు కాలికి తగలడంతో కాలి ఎముక విరిగింది. దీంతో తెలుగు తమ్ముళ్లు క్వారీలోకి కొత్త వ్యక్తులు ప్రవేశించకుండా కొంతమందిని కాపలాగా ఉంచిన యువకుల సహకారంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి గోప్యంగా చికిత్స అందిస్తున్నారు. కాలు విరిగిపోవడంతో వైద్యులు ఆ బాలుడికి రాడ్లు వేసి చికిత్సనందించారు. గతంలో కూడా ఓ వ్యక్తి మర్మాంగాల వద్ద తీవ్రంగా గాయపడటంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. అంతేకాక ఎందరో మృత్యువాత పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నా మైనింగ్ అధికారులు ఆ వైపునకు కన్నెత్తి చూడకపోవడం విశేషం.

Weekend Sunday

సాక్షి 10-11

13 August 2017

ఒక్కడు



గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్న విశ్వేశ్వరయ్య ప్రసాద్

కనకదుర్గమ్మ వారధి.. వస్తుంటాం.. వెళ్తుంటాం. చుట్టూ ఇసుక, మధ్యలో అక్కడక్కడ జలపాతాలు.. ఆ పక్కనే పచ్చటి పచ్చిక. చూస్తాం.. కంటితోనే ఆశ్వాదిస్తాం. ఇన్‌కంటాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మాత్రం ఆ ప్రకృతిలో ఓ ప్రత్యేకతను గమనించారు. దానిని తన అభిరుచికి అనుగుణంగా మలచుకున్నారు. పచ్చికను మచ్చిక చేసుకుని గోల్ఫ్ కోర్సుగా వాడుకుంటున్నారు. ఒకే ఒక్కడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

విజయవాడ స్పోర్ట్స్ : నగరానికి చెందిన ఇన్‌కంటాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మూడేళ్లుగా కృష్ణానది కనకదుర్గమ్మ వారధి, విజయవాడ క్లబ్ కింది భాగంలో తూర్పువైపున గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. రోజూ ఒక సహాయకుడితో వారధికి కింద నదిలో పచ్చిక ఉన్న ప్రాంతంలో ప్రాక్టీస్ చేస్తారు. పాశ్చాత్య దేశాలతో పాటు బ్యాంకాక్, సింగపూర్, దుబాయి వంటి దేశాల్లో ఎక్కువగా రాయల్ ఫ్యామిలీస్, కార్పొరేట్ వ్యాపారవేత్తలు గోల్ఫ్ ఆడుతుంటారు. అందుకే ఈ ఆటను రిలాక్స్‌డ్ గేమ్ అంటారు. గోల్ఫ్ కోర్సు ఏర్పాటు కోట్లాది రూపాయల ఖర్చుతో కూడుకున్నది. మనరాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నంలో మాత్రమే గోల్ఫ్ కోర్సులున్నాయి. విశాఖపట్నం గోల్ఫ్ కోర్సు బ్రిటీష్ కాలం నాటిది. నూతన రాజధాని అమరావతిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నా ఇప్పటివరకు ఆ వైపు ప్రయత్నాలు దాదాపు లేవనే చెప్పాలి.

“ మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నా..

నేను మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నాను. చిన్నతనంలో సెయింట్ జేవియర్స్ కళాశాలలో చదవాలనుకుని కోల్‌కతా వెళ్లినప్పుడు అక్కడ మాకు తెలిసిన అంకుల్ ఒకరు గోల్ఫ్ ఆడుతుంటే చూసి మక్కువ పెంచుకున్నాను. అప్పుడప్పుడు విశాఖపట్నం, హైదరాబాద్, రాజమండ్రిలో ఉండే గోల్ఫ్ కోర్సులకు వెళ్తుంటాను. అమరావతిలో కూడా ఉంటే బాగుంటుంది. కానీ, స్థలం కావాలి. ఆడేవాళ్లు కూడా ఇక్కడ తక్కువ. చాలా రిలాక్స్ గేమ్ ఇది. ప్రకృతిని ఆశ్వాదించేవారు గోల్ఫ్ కోర్సులకు వెళ్లేందుకు ఇష్టపడతారు. వారధి కింద కొంత ఆ వాతావరణం, మంచిగాలి వీస్తుండడంతో రోజూ రెండు మూడు గంటలు ప్రాక్టీస్ చేస్తుంటాను. వెలగపూడిలో అభివృద్ధి చేయాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రస్తుతానికి ఇక్కడ అభివృద్ధి చేస్తే అనేక మంది వ్యాపారవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతర ఉన్నతాధికారులు, రాజధానికి వచ్చే విదేశీయులు వచ్చే అవకాశం ఉంటుంది. నదిలో నిత్యం ప్రాక్టీస్ చేసుకునేందుకు అవకాశం లేదు. కానీ, సంవత్సరంలో 8 నుంచి 9 నెలల పాటు ప్రాక్టీస్ చేసుకోవచ్చు. వరదలొస్తే మాత్రం కోర్సు మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలి. ”

అమరావతిలో ఎప్పుడు?



గోల్ఫ్ ప్రాక్టీస్ చేయడానికి కనీసం 20 ఎకరాల స్థలం కావాలి. 18 హోల్స్ (రంధ్రాలు), 9 హోల్స్ కోర్సులు ఉంటాయి. ప్రకృతిని ఆశ్వాదించేవాళ్లు ఈ ఆటను ఇష్టపడతారు. పచ్చటి మైదానం, పెద్ద చెట్లు, చిన్న పొదలు, ఇసుక తిన్నెలు, నీటి కుంటలు, చెరువులు, దారులు ఇలా ఆహ్లాదకర వాతావరణం గోల్ఫ్ కోర్సులో భాగం. 10 రకాల పుట్టర్‌లు (బ్యాట్‌లు) ఉంటాయి. బాల్‌ను 72 సార్లు (హిట్టింగ్) కొట్టేందుకు అవకాశం ఇస్తారు. ఆయా ప్రాంతాల్లో 18 హోల్స్ ఉంటాయి. మధ్యలో పెద్దచెట్లు, పొదలు, ఇసుక తిన్నెలు, నీటి చెరువులు, దారులు ఉంటాయి. ఎవరు తక్కువ సార్లు బాల్‌ను ఆయా ప్రాంతాల్లో ఉన్న హోల్స్‌కు పంపుతారో వారినే విజేతలుగా ప్రకటిస్తారు. రాజధాని ఫ్లేవర్ కనిపించేందుకు వెలగపూడిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటుచేయాలనుకున్నా ఇప్పట్లో నెరవేరు పరిస్థితి లేదు. వీరపనేనిగూడెం వద్ద గోల్ఫ్ కోర్సు పెట్టాలనే ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు. గుంటూరు, కృష్ణాజిల్లాల్లో గోల్ఫ్ కోర్సులు లేవు.



'సౌర'భం

కూసింత కళాపోషణ ఉండేలా కానీ, సాధ్యం కానిదేదీ ఉండదని నిరూపించాడు ఈ రైతు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా సరిగ్గా లేక, పొలం ఎండిపోతున్న తరుణంలో.. పెదపులిపాకకు చెందిన ఓ రైతు సోలార్ పలకలను ఇలా పొలంలో ఏర్పాటుచేసి ఆకట్టుకున్నాడు.

ఫొటో : విజయకృష్ణ, విజయవాడ



సోయగం

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నగరంలో చిన్నికృష్ణుల విగ్రహాలు అందంగా ముస్తాబయ్యాయి. ప్రధాన రహదారుల కూడళ్లలో రాజస్థాన్ నుంచి వచ్చిన పనివారు ఈ విగ్రహాలు తయారుచేస్తున్నారు. గొల్లపూడిలో శ్రీకృష్ణుడి విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న మహిళ.

ఫొటో : కందుల చక్రపాణి, విజయవాడ

కుడి ఎడమైతే..



నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే

చేతిగీతను బట్టే మనిషి తలరాత మారుతుందంటారు. కానీ, వీరు మాత్రం తమ చేతిరాతతో భవితను బంగారుమయంగా మార్చుకుంటున్నారు. సాధారణంగా ఎవరికైనా కుడి చేతివాటం ఉంటుంది. అందుకు విరుద్ధంగా వీరు ఎడమ చేత్తో రాస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇంకొందరు ఏకంగా చిత్రాలు గీస్తూ ఆకట్టుకుంటున్నారు. నేడు (ఆదివారం) ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే సందర్భంగా వారి గురించి క్లుప్తంగా..

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) /కంకిపాడు (పెనమలూరు)



ఎం.శ్రీజ



బి.తరుణి

ముత్యాల్లాంటి అక్షరాలు

ఎడమ చేత్తో రాస్తూ జాతీయస్థాయి రాత పరీక్షల్లోనూ ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్నారు వీరు. ఈడుపుగల్లులోని నలందా పాఠశాలలో ఎం.శ్రీజ (8వ తరగతి, పెనమలూరు), బి.తరుణి (పదో తరగతి, గొడవర్రు) విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరిదీ ఎడమ చేతివాటం. సాధారణంగా కుడిచేత్తో రాసినంత వేగంగా ఎడమ చేత్తో రాయలేరనుకుంటాం. అది అవాస్తవం అంటున్నారు శ్రీజ, తరుణి. చదువు, క్రీడలు.. అన్నింటా రాణిస్తూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరుస్తున్నారు. గత ఏడాది మహారాష్ట్రలోని పూణెలో నిర్వహించిన జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్ (రాత పరీక్ష) పోటీల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకుని అందరి మెప్పు పొందారు. ఎంతో సునాయసంగా మేము రాయగలం. పరీక్షలు సైతం రాసేస్తాం.. అంటున్నారు వారిద్దరూ..

మనసు ప్రశాంతంగా ఉంటుంది

నా చిన్నప్పటి నుంచే లెఫ్ట్‌హ్యాండ్‌తో రాయడం అలవాటు. డ్రాయింగ్ కూడా అలాగే వేస్తాను. కుడిచేయి కంటే ఎడమ చేత్తోనే బొమ్మలు బాగా వస్తాయి. ఎడమ చేత్తో రాయడం, బొమ్మలు వేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. పాజిటివ్ థింకింగ్ అలవాటైంది.

– ఆరేపల్లి అప్పారావు, రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్





సులభంగా రాస్తాను..

చిన్నతనం నుంచి లెఫ్ట్‌హ్యాండ్‌తోనే అన్ని పనులు చేస్తున్నా. 16 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో ఉన్నాను. అప్పటి నుంచి బోర్డుపై రాయడం, పుస్తకంలో బొమ్మలను బోర్డుపై గీయడంతో పాటు ల్యాబ్‌లో అన్ని పనులు లెఫ్ట్ హ్యాండ్‌తోనే చేస్తున్నాను. కుడి చేత్తో ఏ పనీ చేయలేను.

– తుర్లపాటి నాగ వెంకట శివసూర్య సత్యదేవ్, కెమిస్ట్రీ అధ్యాపకుడు



నా బలం నా చెయ్యే..

ఎడమ చేత్తో రాయడం వల్ల నేను ఏ రోజూ ఇబ్బంది పడలేదు అంటున్నారు ఉపాధ్యాయుడు చెరుకూరి శ్యాంసోదరబాబు. ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 'మా స్వగ్రామం నాగాయలంక. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైరయ్యాను. ప్రస్తుతం గ్రామంలో వ్యవసాయం చూసుకుంటున్నాను. చిన్నతనం నుంచి నాకు ఎడమ చేతివాటం. ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటూనే ఈడుపుగల్లు నలందలో సైన్స్, సోషల్ బోధిస్తున్నాను. ఎడమ చేత్తో రాయడం వల్ల ఆలోచనలు కూడా వినూత్నంగా ఉంటాయని, నాయకత్వ లక్షణాలు, అందరిలోనూ ప్రత్యేకం అనే భావనతో ఉంటాను. రెండేళ్లలో రాష్ట్రస్థాయిలో రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నాను. నా బలం నా చెయ్యే.' అన్నారు.

– శ్యాంసోదరబాబు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత

కళల కాణాచి తెనాలి నుంచి జాతీయ రంగస్థలంపైకి దూసుకెళ్లిన నర్తకి చల్లా వేదవల్లి.. ప్రస్తుతం కువైట్‌లో మన కూచిపూడి మువ్వల సవ్వడి చేస్తున్నారు. చిన్నతనం నుంచీ ప్రాణంగా సాధనచేసి, తనకు కీర్తిప్రతిష్టలు తీసుకెచ్చిన నాట్యాన్ని కొనసాగిస్తూనే నృత్యగురువుగా మారారు. ఎడారి దేశంలో భారతీయ బిడ్డలకు 'కూచిపూడి'లో శిక్షణ ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే నృత్యోత్సవాలకు శిష్యులతో సహా వచ్చి ప్రదర్శనలిస్తున్నారు.

వేదవల్లి.. నృత్య సౌరభాలు వెదజల్లి

- ప్రవాస భారతీయులకు కూచిపూడి నృత్య శిక్షణ
- ఎనలేని కీర్తిని ఆర్జించిన తెనాలి నర్తకి
- నేడు తెనాలిలో సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కారం



తెనాలి : చిన్నతనంలో సోదరుడి ప్రోత్సాహంతో వేదవల్లి కాళ్లకు గజ్జె కట్టారు. తొలుత చదలవాడ నారాయణరావు శిక్షణ తర్వాత 1986 నుంచి నాట్యాచార్య, దేవపారిజాతం అవార్డు గ్రహీత ఎండీ గిరి దగ్గర శిక్షణ తీసుకున్నారు. కళనే ప్రియంగా పదనర్తనాన్నే శ్వాసగా మలచుకుని కూచిపూడి నృత్యాన్ని వంట పట్టించుకున్నారు.దేశంలోని ప్రతిష్టాత్మక వేదికలపై ఎన్నో ప్రదర్శనలిచ్చారు. 1996లో ముంబయిలో హేమమాలిని, శోభానాయుడు, రాధా రాజారెడ్డి, వెంపటి రవిశంకర్ వంటి నాట్యదిగ్గజాలు నర్తించిన వేదికపై గజ్జె కట్టారు. అనేక సత్కారాలు, బిరుదులు అందుకున్నారు. అకాడమీ ఆఫ్ ఇండియన్ డ్యాన్సెస్ 1993లో తిరుపతిలో జరిపిన అఖిల భారత నృత్యపోటీల్లో కూచిపూడి, భరతనాట్యం రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతిని, మూడేళ్లకోసారి ఇచ్చే 'సూపర్ డ్యాన్స్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. నృత్య సామ్రాజ్ఞి, నాట్యమయూరి, ముంబయిలో సింగారమణి.. వంటి అవార్డులెన్నో వరించాయి.

కువైట్‌లో నృత్య పాఠశాల

భర్త ఉద్యోగరీత్యా కొంతకాలం హైదరాబాద్‌లో, తొమ్మిదేళ్ల క్రితం కువైట్ వెళ్లారు. భర్త ఉద్యోగానికీ, కొడుకు స్కూల్‌కు వెళ్లాక ఏమీ తోచని స్థితి తనను వేధించింది. రోజులు నిస్సారంగా గడిచిపోతున్న కాలంలో అనుకోకుండా వెళ్లిన ఒక వేడుక తన జీవితాన్ని నాట్యంకేసి మలుపు తిప్పిందని ఆమె చెప్పారు. ఎంప్లాయీస్ గెట్ టు గెదర్‌లో కలిసిన గృహిణులతో మాటామంతీ ఇందుకు కారణం. తెలుగువాళ్లు కాకున్నా, ఇతర రాష్ట్రాల్లోని గృహిణులు కొందరు పరిచయమయ్యారు. వారి పిల్లలకు నాట్యం నేర్పిస్తే బాగుంటుందనే ఆలోచనతో సంప్రదిస్తే, సానుకూల స్పందన వచ్చింది. ఇంటికి దగ్గర్లోనే నృత్య పాఠశాల ఏర్పాటైంది. రోజూ సాయంత్రం శిక్షణ సాగింది. ఏడాది గడిచేసరికి 20 మంది శిష్యులు తయారయ్యారు. 2013, 2015 జనవరిలో హైదరాబాద్‌లో కూచిపూడి నృత్యోత్సవాల్లో శిష్యులతో సహా పాల్గొన్నారు. మళ్లీ కృష్ణా పుష్కరాల్లో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేదవల్లి బృందం నృత్యప్రదర్శన ఇచ్చింది. నాట్యంతో ఎంతో అలౌకికమైన శారీరక, మానసిక ఆనందం కలుగుతుందని, అందుకే నాట్యం తన ప్రాణం అంటారు వేదవల్లి.

